# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 375 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.22.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## 103 రైల్వే స్టేషన్లను ప్రారంభించనున్న ప్రధాని!



న్యూ ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 21

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం నాడు దేశవ్యాప్తంగా 103 రైల్వే స్టేషన్ల పునర్నిర్మాణం తర్వాత వాటిని తిరిగి ప్రారంభించనున్నారు. వర్చువల్గా జరగనున్న కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా అత్యాధునికంగా తీర్చిదిద్దన రైల్వే స్టేషన్లను ప్రారంభిస్తారు ప్రధాని. వీటిలో తెలంగాణ నుంచి కరీంనగర్, వరంగల్, బేగంపేట రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఈ రైల్వే స్టేషన్లన్నీ అమృత భారత్ స్టేషన్ యోజనలో భాగంగా రీడిజైన్ చేసి, అత్యాధునికంగా తీర్చిదిద్దారు..??


## స్వర్ణ దేవాలయం లక్ష్యంగా పాక్ కుట్ర చరిత్రలో తొలిసారి లైట్లు ఆఫ్!




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 21

పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఉన్న పవిత్ర స్వర్ణ దేవాలయంపై పాకిస్థాన్ దాడికి యత్నించింది. ఈ ముప్పును ముందుగానే గుర్తించిన భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' అనంతరం మరోసారి పాకిస్తాన్ కుట్రను సమర్థంగా తిప్పికొట్టింది. పాక్ ప్రయోగించిన క్షిపణులను గుర్తించేందుకు చరిత్రలో తొలిసారి స్వర్ణ దేవాలయంలో విద్యుత్ దీపాలను ఆర్పివేశారు. దేవాలయ నిర్వాహకులు సైనికులకు పూర్తి సహకారం అందించారు. ప్రధాన గ్రంథి ప్రత్యేక అనుమతులతో సైనికుల్ని ఆలయంలో మోహరించనిచ్చారు. ఈ సమయంలో ఎలాంటి నష్టం జరగకుండా భారత గగనతల రక్షణ వ్యవస్థలు డ్రోన్లు, క్షిపణులను గాల్లోనే తిప్పికొట్టాయి. లెఫ్టినెంట్ జనరల్ సుమర్ ఇవాన్, మేజర్ జనరల్ శేషాద్రి వెల్లడి మేరకు - స్వర్ణ దేవాలయం సురక్షితంగా ఉండటానికి భారతసైన్యం, దేవాలయ నిర్వహణ కీలక పాత్ర వహించాయని తెలిపారు.

## ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు టీడీపీ ఫుల్ పవర్స్!



అమరావతి నివాస్ న్యూస్ మే 21

ఏపీలో టీడీపీలో కీలక మార్పులకు రంగం సిద్ధమైంది. మంత్రి నారా లోకేష్ కు టీడీపీలో కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. పార్టీలో కొత్తగా వర్కింగ్ ప్రెసిడెంట్ లేదా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్గా లోకేశ్కు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. ఈ మేరకు ఆయన తొలిసారి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి అందుకోనున్నారు. టీడీపీలో ప్రస్తుతం లోకేశ్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నసంగతి తెలిసిందే.

## అణు శాస్త్రవేత్త శ్రీనివాసన్ కన్నుమూత



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 21

అణు శాస్త్రవేత్త, అటామిక్ ఎనర్జీ కమిషన్ మాజీ ఛైర్మన్ మాలూరు రామస్వామి శ్రీనివాసన్ మంగళవారం తుది శ్వాస విడిచారు. ఆయన అణ్వాయుధ కార్యక్రమం రూపకల్పనలో డాక్టర్ హెూమీ బాబాతో కలిసి పని చేశారు. దీంతో కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలకు గాను పద్మ విభూషణతో గౌరవించింది. శ్రీనివాసన్ మృతి పట్ల తమిళనాడు ప్రభుత్వం సంతాపం తెలిపింది. ఇక 1959లో ఆయన భారత్కు తొలి అణు విద్యుత్ కేంద్రం నిర్మాణానికి ప్రిన్సిపల్ ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎంపికయ్యారు.

## బి ఆర్ ఎస్ నేత హరీష్ రావుకి కౌంటర్ ఇచ్చిన మంత్రి సీతక్క

### మీరిచ్చిన ఓట్ల జీవోలతో అంగన్వాడీలకు ఒరిగిందేమి లేదు మంత్రి సీతక్క ఫైర్



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 21

వనదేవతల వారసురాలు, కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ మంత్రి సీతక్క బి.ఆర్ ఎస్.నేత హరీష్ రావు కి కౌంటర్ ఇచ్చారు. మంత్రి సీతక్క, మాట్లాడుతూ బహిరంగ లేఖలు రాయడం మాని ఆత్మ పరిశీలన చేసుకోవాలని హరీష్ రావు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రిగా మిని అంగన్వాడీలకు అన్యాయం చేసింది హరీష్ రావే అని అన్నారు. మీరిచ్చిన ఓట్ల జీవోలతో అంగన్వాడీలకు ఒరిగిందేమి లేదు, మీ మొక్కుబడి జీవోల చిక్కుముడులు చేధించి పకడ్బందిగా అమలు చేస్తున్నామని అన్నారు. నిజంగా మినీ అంగన్వాడీ టీచర్ల పట్ల బాధ్యత ఉంటే పదేళ్లలో వారిని మెయిన్ అంగన్వాడీలుగా ఎందుకు పదోన్నతులు కల్పించ లేదని హరీష్ రావును ప్రశ్నించారు. ఆర్థిక శాఖ అనుమతులు లేకుండా ఎన్నికల ముందు మొక్కుబడి జీవోలు ఇచ్చి చేతులు దులుపుకున్న చరిత్ర మీదని మండిపడ్డారు. ఆర్థిక మంత్రిగా ఉండి మిని అంగన్వాడీలకు పదోన్నతులు రాకుండా అన్యాయం చేసింది హరీష్ రావేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు మీకు పట్టని మినీ అంగన్వాడీల సమస్యలు..అధికారం పోగానే గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు సీతక్క. "ఓట్ల కోసమే అప్పట్లో జీవోలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఆ జీవోలు ఓట్ల జీవోలే. ఆర్థిక శాఖ అనుమతులు లేకుండా జారీ చేసిన జీవోలు పనికి రాకుండా పోయాయి. ఇప్పుడు తాము జీవోలను చట్టబద్ధంగా, పకడ్బందీగా అమలు చేసి చూపిస్తున్నాం" అని మంత్రి సీతక్క మండిపడ్డారు. మీరు అంగన్వాడీలను మోసం చేస్తే. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే చట్టబద్ధంగా, ఆర్థిక శాఖ అనుమతులతో 3438 మంది మినీ అంగన్వాడీ టీచర్లకు పదోన్నతులు కల్పించామని గుర్తు చేశారు మంత్రి సీతక్క. ఎన్నో చిక్కుముడులని చేదించి, భవిష్యత్తులో ఏలాంటి న్యాయపరమైన అడ్డంకులు తలెత్తకుండా..ఏప్రిల్ 2025లోనే ఈ ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేసి, ఈ నెల నుంచే మెయిన్ అంగన్వాడీల తరహాలోనే మిని అంగన్వాడీలకు జీతాలు చెల్లిస్తున్నామన్నారు. మిన్ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసి..టీచర్లుకు తోడుగా హెల్పర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. పదేళ్ల మీ పాలన వల్ల బాధపడ్డ ప్రజలకు హరీష్ రావు బహిరంగ క్షమాపణ చేబితే బాగుంటుందన్నారు మంత్రి సీతక్క. బహిరంగ లేఖ రాయడం కన్నా..అంతరాత్మను ప్రశ్నించుకోవాలని సూచించారు సీతక్క. అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేస్తూ, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల అభ్యున్నతికి పని చేస్తున్నాం. పదేళ్ల మీ దుష్పరి పాలన పాపం ఒక్కరోజులో పోదు. దశాబ్ద కాలపు సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు

## రాహుల్ గాంధీని నిందించి చేతకాని తనం బయట పెట్టుకున్నారుసీఎం రేవంత్ రెడ్డి!



హైదరాబాద్'నివాస్ న్యూస్ మే 21

భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సెక్రటేరియట్ ఎదురుగా ఆ మహనీయు డి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భం గా సీఎం రేవంత్ మాట్లాడుతూ. రాజీవ్ గాంధీని స్మరించు కోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయ డమేనని అన్నారు. ఆర్థిక సరళీకృత విధానాలకు మూలం రాజీవ్ గాంధీ.. పహల్గం ఘటన తర్వాత గాంధీ నీ.. 1971 లో పాకిస్తాన్ ను చెరపట్టిన ఇందిరాగాంధీని గుర్తు చేసుకున్నామని అన్నారు. పాకిస్తాన్ కి శాశ్వత గుణ పాటం చెప్పారు ఇందిరా గాంధీ. అంతర్జాతీయ ఉగ్రవాదం ముసుగులో వచ్చిన వాళ్ళను నియంత్రించారు ఇందిరా గాంధీ. పాకిస్తాన్ మీద యుద్ధం జరిగిన పుడు అమెరికా మధ్య వర్తిత్వం కోసం వచ్చింది. మీకు తెల్లరంగు ఉందని అజమాయిషీ అవసరం లేదని చెప్పారు. పహల్గం సంఘటన తర్వాత మోడీకి మద్దతుగా నిలబడ్డాం.. రాహుల్ గాంధీ, ఖర్గే, దేశ ప్రజలు మోడీకి అండగా ఉన్నారు. కానీ దురదృష్టవశాత్తు కేంద్రం అమెరికా అధ్యక్షుడు ఒత్తిడికి లొంగిపోయింది. వచ్చిన అవకాశం చేజార్చుకున్నారు మోడీ.. ట్రంప్ కి తలొగ్గాడు. రాహుల్ గాంధీని నిందించి.. చేతగాని తనం బయట పెట్టుకున్నారు.. కిషన్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు.. పహల్గం ఘటనకు అండగా మొదట బయటకు వచ్చింది మేము.. అప్పుడు కిషన్ రెడ్డి ఇంట్లో దుప్పటి కప్పుకుని పడుకున్నాడు.. మీ గొప్పలు చెప్పుకోండి.. మీ చేతగాని తనం కప్పిపుచ్చుకోవడం కోసం రాహుల్ గాంధీ పై నిందలు వేయడం మానుకోవాలని అన్నారు. గాంధీ కుటుంబం దేశం కోసం రక్తం ఇచ్చారు.. రాజీవ్ గాంధీ విగ్రహంపై సంకుచిత స్వభావంతో మాట్లాడారు.. వాళ్ళ గురించి ఏం మాట్లాడం.. దేశం ఇప్పుడు.. ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీలను గుర్తు చేసుకున్నారు.. దేశ సమగ్రత విషయంలో కట్టుబడి ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## పులివెందులపై టిడిపి స్పెషల్ ఫోకస్?



అమరావతి నివాస్ న్యూస్ మే 21

ప్రతిపక్ష నేత సొంత జిల్లాలో పసుపు జెండాలు రెపరెపలాడాల్సిందే..విపక్ష నేత సొంత ఇలాకాలో మనబలమేంటో చూపించా ల్సిందే. ఆపోజిషన్ లీడర్ నట్టింట్లో సైకిల్ పవర్ ఏంటో సత్తా చాటాల్సిందే. ఇదీ టీడీపీ అధినేత అసలు వ్యూహమా? కడప మహానాడులో బాబు బిగ్ గీసిన స్కెచ్ ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయా? ఇంతకీ కూటమి అధి నేత..విపక్ష నేత ఇలాకాలో వేసిన పొలిటికల్ స్కెచ్చేంటి? మహానాడు మ్యాని యలో ఏం జరగబోతోంది? వైయస్సార్సీపి పార్టీ అధినేత వైఎస్ జగన్ సొంత జిల్లా కడప గడపలో అడుగుపెట్టి తన సత్తా చాటిన టీడీపీ..ఇప్పుడు ఏకంగా తన నియోజకవర్గం పులివెందులలో అడుగు పెట్టి ఆ పార్టీ పునాదులు లేకుండా చేసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు రాజ కీయ వ్యూహాలకు మరింత పదును పెడుతున్నారట. దీంతో కడప జిల్లా రాజకీ యాలు ఒక్కసారిగా వేడెక్కాయన్న టాక్ రాజకీయవర్గాల్లో విన్పిస్తోం ది.జగన్ సొంత నియోజ కవర్గం పులివెందులలో ఇప్పుడు టీడీపీ రీసౌండ్ చేస్తుందన్న వార్తలు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిగ్గా మారాయి. ఎందుకంటే వైఎస్సార్ అంటే పులివెం దుల, పులివెందుల అంటే వైఎస్సార్ అన్న పేరు నేటికీ అక్కడ కొనసాగుతోంది. కానీ తాజా పరిస్థితులు అందుకు భిన్నంగా మారు తున్నాయనే చర్చ జిల్లా రాజకీయాల్లో నడుస్తోంది. 4 దశాబ్దాలుగా వైఎస్ ఫ్యామిలీ కంట్రోల్ లో నడుస్తున్న పులివెందులలో ఇప్పుడు పరిస్థితి కాస్త చేంజ్ కనబడుతోంది. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా పులివెందుల ప్రజలు మాత్రం వైఎస్ ఫ్యామిలీ వెంటే నడిచారు. వైఎస్ వివేకానంద రెడ్డి మొదలుకొని వైఎస్సార్, వైఎస్ జగన్, వైఎస్ అవినాష్ రెడ్డి కేవలం వైఎస్ ఫ్యామిలీని సపోర్ట్ చేస్తున్న జనం ఇప్పుడు ఒక్కసారిగా మార్పుకోసం చూస్తున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. వైఎస్ వివేకా మృతి తర్వాత పులివెందు లలో చాలా మార్పులు వచ్చాయట. ఆయన మరణం తర్వాత వైసీపీ ఏపీలో అధికారాన్ని కోల్పోయింది. వైఎస్ వివేక మరణం తర్వాత కడప జిల్లాలోనే కాదు..జగన్ సొంత (మిగతా 3 లో)

# గ్రామాలకు వెళ్లే రహదారులపై సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి..

## సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్..



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేటజిల్లా ఉట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామం నుంచి అటు పెద్ద జట్రం గేటు ఇటు ధన్వాడకు వెళ్లే రహదారులకు సూచిక బోర్డులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రయాణికులు ఇక్కట్లను తొలగించాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రహదారి గుండా నిరంతరం వందల వాహనాలు ప్రయాణిస్తుంటాయని కొత్తగా వచ్చినవారు ఏ రహదారిపై వెళ్లాలో అర్థం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు ఈ ప్రదేశాన్ని గుర్తించి ప్రయాణికుల సౌకర్యార్థం సూచిక బోర్డు ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలని మహేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# ఉపాధి హామీ పథకం కూలి 600 ఇవ్వాలని, సంవత్సరంలో 200 రోజులు పనులు కల్పించాలి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా. ముడుమాల్ గ్రామం. ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని 26న కలెక్టరేట్ ఆఫీస్ ముందు ధర్నా కృష్ణ మండల పరిధిలోని ముడుమాల గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనిని సందర్శించడం జరిగింది. ఉపాధి కూలీలను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ గత యూపీఏ ప్రభుత్వం గ్రామాలలో కూలీలకు ఉపాధి చూయించి వలసల నివారించాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధి హామీ పథకాన్ని నేడు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గించి, ఉపాధి హామీ పనులను నిర్వీర్యం చేయాలని చూస్తుంది, ఉపాధి హామీ చట్టంలో పనిచేసిన వారంలోపు డబ్బులు ఇవ్వాలని ఉన్న నెలలు గడుస్తున్న డబ్బులు రావడం లేదు మరోపక్క కొలతల పేరుతో 100 నుంచి 150 వరకు కూలీ పడడం లేదు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేసి సాధించుకున్న 307 రూపాయలు కూలి అందడం లేదు, కాబట్టి కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ప్రభుత్వం పని ముట్లు పనిప్రదేశంలో నీడ కోసం టెంట్లు మంచినీళ్లు ప్రథమ చికిత్స అందుబాటులో ఉండాలని చట్టంలో ఉన్నప్పటికీ ప్రభుత్వాలు అమలు చేయకుండా కూలీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మాట్లాడడం జరిగింది. నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీలు దాదాపుగా 90 వేల మంది పైబడి ఉన్నారు వీరికి సకాలంలో కూలి డబ్బులు రాని కారణంగా సంవత్సరంలో 15 నుంచి 20 వేలకు మించి కూలీలు పనులకురావడం లేదు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని, సంవత్సరంలో ఒక కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని గడ్డపారమొనకు వంద రూపాయలు ఇవ్వాలని, ఉపాధి హామీ కూలీలకు 10 లక్షల ఎక్స్గ్రేషియో ఇవ్వాలని, ఉపాధి హామీ సిబ్బంది ఎఫ్ఏ లకు 26 వేలు కనీస వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 26న నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో ఉపాధి కూలీల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరడం జరిగింది.

# రాష్ట్రస్థాయి కార్టూన్ల పోటీలో షేక్ సుభాని కార్టూన్ కు ప్రత్యేక బహుమతి




నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:

ప్రముఖ హాస్య పత్రిక హాస్యానందం ముక్కు అనే అంశంపై నిర్వహించిన కార్టూన్ల పోటీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణానికి చెందిన సీనియర్ కార్టూనిస్ట్ షేక్ సుభాని గీసిన కార్టూన్ కు ప్రత్యేక బహుమతి లభించింది. సోమవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో సినీ నటుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్, తనికెళ్ళ భరణి లు షేక్ సుభానికి నగదు బహుమతిని అందించారు. మన అవయవాల్లో ముక్కు ప్రాధాన్యతను వివరిస్తూ కార్టూన్ గీయడంపై పలువురు కార్టూనిస్ట్ లు సుభాని ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు రాజేంద్రప్రసాద్,తనికెళ్ల భరణి తో పాటు హాస్యానందం మాస పత్రిక ఎడిటర్ రాము తెలంగాణ కార్టూనిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జాకీర్ ప్రముఖ కార్టూనిస్ట్ లు సరసి,బాబి,బన్ను లతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 150 మందికి పైగా కార్టూనిస్ట్ లు పాల్గొన్నారు.

# లిక్కర్ స్కాంపై ఎవరూ మాట్లాడవద్దు మంత్రులకు చంద్రబాబు సూచన !




ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మే 21

ఏపీ లిక్కర్ స్కాం విషయంలో ఎవరూ మాట్లాడవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు. మంత్రివర్గ సమావేశం అయిపోయిన తర్వాత రాజకీయ పరిణామాలపై చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా లిక్కర్ స్కాం ప్రస్తావన వచ్చింది. దర్యాప్తు సంస్థలు లిక్కర్ స్కాం విషయంలో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తున్నాయన్నారు. ఈ విషయంలో రాజకీయ పరమైన వ్యాఖ్యానాలు అవసరం లేదని అందుకే ఈ స్కాం విషయంలో స్పందించవద్దని స్పష్టం చేశారు. లిక్కర్ స్కాం అంశం దర్యాప్తులో ఎవరూ ఊహించని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సిట్ దర్యాప్తులో రాజకీయ ప్రమేయం లేదని.. ఆ బృందంలోని సభ్యులు అందరికీ ఫ్రీ హ్యాండ్ ఇచ్చామని చంద్రబాబు తెలిపారు. ఈ క్రమంలో రాజకీయం చేయడానికి.. రాజకీయ కక్ష సాధింపుల కోసమే కేసు అన్నట్లుగా కలరింగ్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారు. టీడీపీ నేతలు స్పందిస్తే.. వాటిని పెంచుకుంటూ పోయి అదే అభిప్రాయాన్ని కల్పిస్తారు. అందుకే పార్టీ నేతలు ముఖ్యంగా మంత్రులుగా ప్రభుత్వంలో కీలకంగా ఉన్న వారు ఎవరూ మాట్లాడకూడదని చంద్రబాబు సూచించారు. లిక్కర్ స్కాంలో అంతిమ లబ్ధిదారు ఎవరు అన్నదానిపై ఇప్పటికే సాక్ష్యాల సేకరణ పూర్తయిందని చెబుతున్నారు. సరైన సమయం చూసి.. అరెస్టులు ఉంటాయని భావిస్తున్నారు. ఈ విషయంపై స్పష్టతకు రావడంతో వైసీపీ నేతలు.. బెదిరింపులకు దిగుతున్నారు. సోషల్ మీడియాలో బెదిరింపులు ప్రారంభించారు. కానీ పోలీసులు తమ పని తాము చేసుకుపోతారని.. ఆధారాలను బట్టి చర్యలు తీసుకోకుండా ఉండరన్న సంకేతాలు ప్రభుత్వం వైపు నుంచి వస్తున్నాయి.

# జగన్ అరెస్టే బాబూ ఢిల్లీ టూర్ లక్ష్యమా?



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 21

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గురువారం ఢిల్లీకి వెళ్లనున్నారు. శుక్రవారం కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో కీలక భేటీ జరగనుందని సమాచారం. మద్యం కుంభకోణంలో జగన్ మోహన్ రెడ్డిపై జరుగుతున్న విచారణ, చివరికి ఆయన అరెస్టుపైనా చర్చ జరిగే అవకాశం ఉంది. వైసీపీ హయాంలో ప్రభుత్వ నియంత్రణలో జరిగిన మద్యం వ్యాపారంలో భారీ ముడుపులు వసూలైనట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఇప్పటికే పలువురు అరెస్టు కాగా, సిట్ విచారణలో ముడుపుల లబ్ధిదారుడు జగనేనని నిందితులు వెల్లడించారని సమాచారం. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఢిల్లీ టూర్ పర్యవేక్షణలో ప్రధాన ఉద్దేశ్యం జగన్ అరెస్టుకే సంబంధించి కేంద్ర అనుమతి తీసుకోవడమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

# ఏసీబీ కి చిక్కిన గ్రామ పంచాయతీ అవినీతి అధికారి!



నిజామాబాద్ జిల్లా నివాస్ న్యూస్ మే 21

నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామపంచాయతీ సెక్రటరీ గంగామోహన్ లంచం తీసుకుంటుండగా బుధ వారం మధ్యాహ్నం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. గొట్టుముక్కల గ్రామానికి చెందిన ముప్పడి రాజేందర్ అనే వ్యక్తికి సంబంధించిన భూ వ్యవహారంలో రూ. మొదట 20,000 లంచం డిమాండ్ చేయగా మొదటి విడుతగా 18, వేలు ఇచ్చు టకు ఒప్పందం కుదిరింది ఇట్టి రూపాయలను తీసుకునే క్రమంలో ఏసీబీకి అడ్డంగా దొరికిపోయాడు, గ్రామపం చాయతీ అవినీతి అధికారి ప్రస్తుతం ఏసీబీ అధికారుల విచారణ కొనసాగుతుంది. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# 5 కోట్ల 30 లక్షలతో మక్తల్ లో క్రీడలకు పెద్దపీట





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్. నియోజవర్గ వ్యాప్తంగా గ్రౌండ్ ల అభివృద్ధికి నిధుల కేటాయింపు ప్రకటించిన శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి , పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మక్తల్ నియోజకవర్గాన్ని క్రీడా పరంగా అభివృద్ధి చేసేందుకు తన వంతు సాయం చేస్తానని, అందులో భాగంగా నియోజకవర్గంలోని పలు మండలాల్లో గ్రౌండ్ ల అభివృద్ధి కోసం ఐదు కోట్ల 30 లక్షల నిధులు కేటాయిస్తున్నట్లు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆహ్వానం మేరకు బుధవారం మధ్యాహ్నం మక్తల్ గ్రౌండ్ ను శాట్స్ చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ..ప్రతి మండలానికి గ్రౌండ్ల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని శాట్స్ చైర్మన్ ను కోరారు. దీంతోపాటు మక్తల్ గ్రౌండ్ ఆవరణలో 400 మీటర్ల సింథటిక్ ట్రాక్ ఏర్పాటు, వాలీబాల్ కబడ్డీ క్రికెట్ కోచ్ ల నియామకం, జిమ్ పరికరాలు షటిల్ కబడ్డీ బ్యాడ్మింటన్ కోర్టులో ఏర్పాటు, స్విమ్మింగ్ పూల్ స్పోర్ట్స్ హాస్టల్, గ్రౌండ్ చుట్టూ ప్రహరీ గోడ, జిమ్ పరికరాలు, కరాటే మ్యాట్, వాష్ రూమ్ లు, తాగునీటి సదుపాయం, వాచ్మెన్ లో ఇలా 15 అంశాలతో సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. నియోజవర్గం నుంచే ఎక్కువ మంది పిటిలుగా ఎంపికయ్యారని, క్రీడలకు మక్తల్ లో అధిక ప్రాధాన్యత ఉందని, నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే వినతి పై స్పందించిన శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ... మక్తల్ పట్టణంలో గ్రౌండ్ అభివృద్ధి కోసం రెండు కోట్ల 50 లక్షలు, ఆత్మకూరులో గ్రౌండ్ అభివృద్ధి కోసం కోటి 50 లక్షలు, నర్వలో గ్రౌండ్ కోసం 50 లక్షలు,అమరచింతలో గ్రౌండ్ అభివృద్ధి కోసం 50 లక్షలు, ఉట్కూరులో గ్రౌండ్ అభివృద్ధి కోసం 30 లక్షల రూపాయలను కేటాయిస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు ఎమ్మెల్యే అడిగిన 15 అంశాలలో దాదాపు 11 అంశాలను మంజూరు చేస్తున్నట్లు అక్కడికక్కడే ప్రకటించారు. జిమ్ పరికరాల కేటాయింపు ఈ ఏడాదికి పూర్తయిందని, వచ్చే ఏడాది బడ్జెట్లో నియోజకవర్గం మొత్తానికి కలిపి కోటి రూపాయల జిమ్ పరికరాలను అందిస్తానని హామీ ఇచ్చారు. ఇక స్పోర్ట్స్ హాస్టల్, స్విమ్మింగ్ పూల్ సదుపాయం కు కాస్త సమయం పడుతుందని అన్నారు. ప్రహరీ గోడను ఎమ్మెల్యే నిధులనుంచే నిర్మించుకోవచ్చు అని తెలిపారు. మక్తల్ లో 2000 మంది విద్యార్థులను క్రీడా ఎంపికలకు సిద్ధం చేయాలని, అప్పుడు మరిన్ని నిధులతో పాటు అభివృద్ధి పనులను చేపడతానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పిఈటిలు, క్రీడాకారులు శాట్స్ చైర్మన్ ను షాలువా కప్పి సత్కరించారు. అనంతరం మక్తల్ సూపర్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా టైటానిక్ వీరభద్ర జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ ను టాస్ వేసి ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించారు. సరదాగా కాసేపు ఇద్దరు నేతలు బ్యాటింగ్, బౌలింగ్ తో అలరించారు.

అనంతరం ఎమ్మెల్యే నివాసంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివైఎస్ ఓ వెంకటేష్ శెట్టి, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, నాయకులు కోళ్ళ వెంకటేష్, ఆనంద్ గౌడ్, రాజప్ప గౌడ, శివరాం రెడ్డి, వల్లంపల్లి లక్ష్మణ్ కావలి తాయప్ప, శంషుద్దీన్, మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్, శ్రీనివాస్, రంజిత్ రెడ్డి, వర్కూరు ఆంజనేయులు శాలంబిన్ ఉమార్, నేతలు కావలి ఆంజనేయులు, గుంతలి శివ కుమార్, రహీం పటేల్, నాగరాజు, కావలి రాజేందర్, ఓబ్లేష్ ,వాకిటి శ్యామ్, నాగేష్, వాకిటి హనుమంతు, కల్లూరి గోవర్ధన్, భాస్కర్, రవీందర్, బ్యాగరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన బ్రహ్మోస్ సత్తా చాటింది రష్యాలో భారత రాయబారి

**పాక్ పై 'ఆపరేషన్ సిందూర్'లో భారత ఆయుధాల విజయవంతం**

**"మేడ్ ఇన్ ఇండియా" ఆయుధాల సామర్థ్యం రుజువు**

**: రాయబారి వినయ్ కుమార్**

**భారత్-రష్యా మధ్య మరింత బలపడుతున్న రక్షణ ఒప్పందాలు**

**బ్రహ్మోస్ సహా స్వదేశీ ఆయుధాల పనితీరుపై ప్రశంసలు**

**కశ్మీర్ అంశం ద్వైపాక్షికమేనని రష్యాకు స్పష్టం**

**ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు చర్చలకు భారత్ మద్దతు**

ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 21

భారత్, రష్యాల మధ్య రక్షణ రంగంలో సహకారం అంతకంతకూ బలపడుతోందని, ముఖ్యంగా పాకిస్థాన్‌పై చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో 'మేడ్ ఇన్ ఇండియా' రక్షణ పరికరాల సమర్థత నిస్సందేహంగా రుజువైందని రష్యాలో భారత రాయబారి వినయ్ కుమార్ స్పష్టం చేశారు. ఓ రష్యన్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక విషయాలను వెల్లడించారు. "ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత దృఢపడ్డాయి. మనం కేవలం సైనిక పరికరాలను కొనడం, అమ్మడం మాత్రమే కాదు, రక్షణ ఉత్పత్తుల సంయుక్త అభివృద్ధి మరియు ఉత్పత్తిలోనూ పాలుపంచుకుంటున్నాం. భారత్‌లో తయారైన బ్రహ్మోస్ (రష్యా-భారత్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన సూపర్‌సోనిక్ యాంటీ-షిప్ క్షిపణి) వంటి ఆయుధాలు తమ సామర్థ్యాన్ని అనేకసార్లు నిరూపించుకున్నాయి. ముఖ్యంగా మే 7 నుంచి 10వ తేదీ మధ్య జరిగిన ఆపరేషన్ సమయంలో ఇది స్పష్టమైంది. కాబట్టి, ఈ రంగంలో మన సంబంధాలు మరింత వృద్ధి చెందుతాయని నేను నమ్ముతున్నాను" అని అంబాసిడర్ వినయ్ కుమార్ 'ఇజ్వెస్టియా' పత్రికకు తెలిపారు. రష్యా నుంచి భారత్‌కు కొత్త రక్షణ పరికరాల సరఫరా గురించి చర్చలు జరుగుతున్నాయా అన్న ప్రశ్నకు, సైనిక మరియు సైనిక-సాంకేతిక సహకారానికి సంబంధించిన అన్ని అంశాలపై ఇరు దేశాలు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయని, ఇది ద్వైపాక్షిక సంబంధాలలో కీలకమైన భాగంగా కొనసాగుతోందని కుమార్ నొక్కిచెప్పారు. పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ), భారత డీజీఎంఓకు ఫోన్ చేసిన తర్వాతే ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ద్వైపాక్షిక ప్రాతిపదికన కుదిరిందన్న న్యూఢిల్లీ వైఖరిని ఆయన మరోసారి పునరుద్ఘాటించారు. "పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అనంతరం




రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌లతో సహా పలువురు నేతలు భారత ప్రతినిధులతో మాట్లాడారు. అయితే, కశ్మీర్ అంశం ఇరు దేశాలకు సంబంధించిన విషయమని, మూడో పక్షం మధ్యవర్తిత్వానికి ఆస్కారం లేదనే విధానాన్ని భారత్ స్థిరంగా అనుసరిస్తోంది. ఈ వైఖరి ఇప్పటికీ కొనసాగుతోంది" అని కుమార్ ప్రముఖ రష్యన్ వార్తాపత్రికకు వివరించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో మతపరమైన గుర్తింపును నిర్ధారించుకున్న తర్వాత 26 మంది పర్యాటకులపై అతి సమీపం నుంచి కాల్పులు జరిపిన ఉగ్రదాడికి భారత్ ప్రతిస్పందించినప్పుడే పాకిస్థాన్‌తో ప్రస్తుత ఉద్రిక్తతలు తలెత్తాయని రాయబారి గుర్తుచేశారు. ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కారం కోసం ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునివ్వడం, అందుకు సహాయం చేయడానికి సుముఖత వ్యక్తం చేయడంపై అడిగిన ప్రశ్నకు, కుమార్ స్పందిస్తూ.. వివాదానికి ముగింపు పలికేందుకు సంబంధిత పక్షాల మధ్య చర్చలకు భారత్ మద్దతిస్తుందని అన్నారు. "చర్చలను, శాంతియుత పరిష్కారాన్ని ప్రోత్సహించడానికి మేమేమైనా చేయగలిగితే, అందుకు మేం సిద్ధంగా ఉంటాం" అని ఆయన జోడించారు.

# పుత్రోత్సవంలో ఎం ఎల్ సి కవిత గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆదిత్య

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 21

హైదరాబాద్‌బీఆర్ఎస్ ఎం ఎల్ సి. కల్వకుంట్ల కవిత తన కుమారుడు ఆదిత్య గ్రాడ్యుయేషన్ పూర్తి చేయడంపై పుత్రోత్సవం వ్యక్తం చేశారు. అమెరికాలోని ఓక్ ఫారెస్ట్ యూనివర్సిటీ నుంచి ఆదిత్య డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా కవిత, భర్త అనీల్ కుమార్‌తో కలిసి గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫోటోను షేర్ చేస్తూ కవిత ఎక్స్‌లో, "నీ చిట్టి చేతిని పట్టిన రోజు నుంచి డిగ్రీ పట్టా అందుకునే దాకా నీ ప్రయాణం గొప్పది. నీపై గర్వంగా ఉంది" అంటూ భావోద్వేగంగా స్పందించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు కవితకు సీబీఐ ప్రత్యేక కోర్టు ఏడు రోజుల అమెరికా పర్యటనకు అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆమె ఈ నెల 23న తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు.



# కశ్మీర్‌లో తెలంగాణ జవాన్ ఆత్మహత్య



**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ మే 21**

దేశ రక్షణ కోసం సరిహద్దు రక్షణ దళం (బీఎస్‌ఎఫ్)లో చేరి, తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్న యువకుడు వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన సంపంగి నాగరాజు (28) అనే యువకుడు, 2016 లో బీఎస్‌ఎఫ్ లో చేరి, మూడేళ్లుగా కశ్మీర్‌లోని సాంబా సెక్టార్‌లో పని చేస్తున్న నాగరాజు మానసిక ఒత్తిడి కారణంగా మూడు రోజుల కిందట తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ నాగరాజు మంగళవారం సొంత గ్రామానికి తీసుకొచ్చిన నాగరాజు మృతదేహాన్ని చూసి, గుండెలవిసేలా రోదించిన కుటుంబ సభ్యులు

# ఏపీలో రూ.350 కోట్లతో ఎం ఎస్ ఎం ఈ పార్కులు



**అమరావతి నివాస్ న్యూస్ మే 21**

ఏపీ రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఎం ఎస్ ఎం ఈ పార్కులను కూటమి ప్రభుత్వం రూ. 350 కోట్లతో అభివృద్ధి చేయనుంది. ఇప్పటికే 50 పార్కులను రూ. 135.53 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు టెండర్లు పిలిచింది. మొత్తం 175 పార్కుల అభివృద్ధికి టెండర్లను ఆహ్వానించనుంది. ఒక్కో పార్కుకు కనీసం రూ. 3 కోట్ల నుంచి రూ. 8 కోట్లను కేటాయించింది. ఈ నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో భరించనున్నాయి.

# ఏపీ రాష్టానికి రానున్న 6 కుంకీ ఏనుగులు ఏపీలో రైతుల కష్టాలకు త్వరలో పరిష్కారం




**అమరావతి నివాస్ న్యూస్ మే 21**

ఈనెల 21న ఏపీ రాష్ట్రానికి 6 కుంకీ ఏనుగులు రానున్నాయి. బెంగళూరు లోని విధానసౌధ వద్ద కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం శివకుమార్, పవన్ కళ్యాణ్ సమక్షం లో ఈ కార్యక్రమం ఉంటుంది. గతేడాది ఆగస్టులో కుంకీ ఏనుగులు కావాలని కర్ణాటక ప్రభుత్వాన్ని పవన్ కోరారు. ఈ నేపథ్యంలోనే సిద్ధరామయ్య సర్కారు వీటిని అప్పగించనుంది. రైతుల పంట పొలాలను నాశనం చేస్తున్న అడవి ఏనుగులను అదుపు చేసేందుకు ఈ కుంకీ ఏనుగులను వాడతారు.

# అధ్వానంగా ఏపీ ఫైబర్ నెట్వర్క్

కోరుకొండ (తూర్పు గోదావరి) : మండల కేంద్రమైన కోరుకొండలో ఏపీ ఫైబర్ నెట్వర్క్ అధ్వానంగా తయారయింది. ప్రభుత్వానికి ముందస్తుగానే నెల వారీ బిల్లులు చెల్లిస్తున్నామని, సిగల్ అంతరాయం ఏర్పడితే పట్టించుకునే నాధుడే లేడు. మండల కేంద్రమైన కోరుకొండలో ప్రైవేటు కేబుల్ ఆపరేటర్ల కన్నా కోరుకొండ ప్రజలు ఏపీ ఫైబర్ వైపు మొగ్గు చూపడంతో ఏపీ ఫైబర్ కాంట్రాక్టర్ మాత్రం ఇదే అదనుగా సొమ్ములు వసూలు చేసుకుని, తర్వాత సిగల్ ఉందా లేదా అనే విషయాన్ని పూర్తిగా పట్టించుకోవడం లేదని ఫైబర్ కస్టమర్లు తెలుపుతున్నారు. కోరుకొండ శివాలయం రూటులో పేరుకే కార్యాలయం ఉందని, అది ఎప్పుడు తెరుస్తారో, ఎప్పుడు మూసి ఉంటాదో తెలియదని తెలుపుతున్నారు. ప్రతీ నెలా బిల్లులు మాత్రం వసూలు చేస్తారని, ఫిర్యాదులు మాత్రం పట్టించుకోరని తెలుపుతున్నారు. నెలలో సుమారు పదిరోజులు సిగ్నల్ పనిచేయడం లేదని తెలుపుతున్నారు. ఈ విషయమై ఏపీ ఫైబర్ కాల్ సెంటర్ కు ఫోన్ చేసినా కాల్ కనెక్ట్ కావడం లేదని తెలుపుతున్నారు. ప్రైవేటు నెట్ వర్క్ కు సంబంధించి సిగ్నల్ సమస్య వస్తే వెంటనే పరిష్కరిస్తున్నారని, ఏపీ ఫైబర్ నెట్వర్క్ సంబంధించిన సమస్య పరిష్కారం కావడం లేదని పలువురు తెలుపుతున్నారు.

# జిల్లాల పునర్ విభజనపై ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాలు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 21**

జిల్లాల పునర్విభజన అంశంపై మంత్రులతో సమీక్ష జరిపిన సీఎం చంద్రబాబు జిల్లాల పునర్విభజన హామీలపై నివేదిక ఇవ్వాలని ఆదేశం కూటమి నేతలు, వివిధ సంఘాలను భాగస్వామ్యం చేయాలని చంద్రబాబు సూచన జిల్లాల పునర్విభజన అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం మంత్రులతో జిల్లాల పునర్విభజనపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సమయంలో పలు ప్రాంతాల్లో జిల్లా కేంద్రాల ఏర్పాటుకు చంద్రబాబు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, కూటమి ఇచ్చిన హామీలపై త్వరితగతిన నివేదిక సమర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నేతలతో పాటు వివిధ సంఘాల వారిని భాగస్వాములను చేసి నివేదిక రూపొందించాలని ఆయన తెలిపారు. మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా, పోలవరం ముంపు మండలాలు, ప్రత్యేక జిల్లాల ఏర్పాటు వంటి హామీలను అమలు చేసే అంశంపై చర్యలు వేగవంతం చేయాలని చంద్రబాబు ఈ సందర్భంగా సూచించారు.

# మార్గమధ్యలో చిక్కుకుపోయిన కైలస మానస సరోవర్ యాత్రికులు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 21**

ఉత్తరాఖండ్ లో విరిగిపడ్డ కొండచరియలు సహాయక చర్యలు చేపట్టిన బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ ఐదేళ్ల తర్వాత ఇటీవల మొదలైన యాత్ర కైలాస మానస సరోవర్ యాత్రీకులు మార్గమధ్యలో చిక్కుకుపోయారు. యాత్ర మార్గంలో కొండచరియలు విరిగిపడడంతో రోడ్డు బ్లాక్ అయిందని, యాత్రీకులు ముందుకు వెళ్లే పరిస్థితి లేదని అధికారులు తెలిపారు. దాదాపు 180 మంది యాత్రీకులు చిక్కుకుపోయారని చెప్పారు. అయితే, ఈ ఘటనలో యాత్రీకులు ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పారు. సమాచారం అందుకున్న బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ సిబ్బంది రంగంలోకి దిగి రోడ్డును క్లియర్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. రోడ్లపై పడిపోయిన శిథిలాలను తొలగిస్తున్నట్లు చెప్పారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని పితోరాగఢ్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. 2020లో కరోనా మహమ్మారి కారణంగా కైలాస మానస సరోవర్ యాత్రను అధికారులు నిలిపివేశారు. కరోనా తగ్గినప్పటికీ గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణల కారణంగా భారత్, చైనా దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినడంతో ఈ యాత్రను పునరుద్ధరించలేదు. ఇటీవల ఇరు దేశాల మధ్య జరిగిన చర్చల ఫలితంగా మానస సరోవర్ యాత్రను ఐదేళ్ల తర్వాత ఈ ఏడాదే తిరిగి ప్రారంభించారు.

# అమరావతిలో ఎక్స్ ఎల్ ఆర్ ఐ బిజినెస్ స్కూల్




**అమరావతి నివాస్ న్యూస్ మే 21**

ఏపీలో ప్రతిష్టాత్మక సంస్థ ఎక్స్ ఎల్ ఆర్ ఐ. బిజినెస్ స్కూల్ నిర్మాణ పనులను అమరావతిలో త్వరలో ప్రారంభించనుంది. ఇందుకోసం కూటమి సర్కారు తుళ్లూరు మండలం ఐనవోలులో 50 ఎకరాలను కేటాయించింది. రూ. 250 కోట్లతో తమ క్యాంపస్ ను ఏర్పాటు చేయనున్నట్టు సదరు సంస్థ వెల్లడించింది. ఈ క్రమంలోనే నిన్న సి. ఆర్. డి. ఏ అధికారులతో చర్చలు కూడా జరిపింది. ఇక ఈ సంస్థ జెంషెడ్పూర్ ను ప్రధాన కేంద్రంగా చేసుకుని కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

## మొదటి పేజీ తరువాయి

# పులివెందులపై టిడిపి స్పెషల్ ఫోకస్?

నియో జకవర్గం పులివెందుల ప్రజల్లో కూడా మార్పు మొదలైందట. మార్పు కావాలంటూ కోరుకుంటున్న జనం ఆ దిశగా అడుగులు వేస్తున్నారట. సరిగ్గా ఇదే అవకాశాన్ని అందిపుచ్చు కున్న కూటమి పులివెందు లపై స్పెషల్ ఫోకస్ పెంచిందట. కూటమి సర్కార్.. జగన్ సొంత ఇలాకాలో ఫ్యాన్ పార్టీని దెబ్బకొట్టి సైకిల్ పవర్ ఏంటో చూపించాలన్న ఆలోచనతో టీడీపీ అధినేత చంద్రబాబు సరికొత్త పొలిటికల్ స్కెచ్ వేశారని సమాచారం. 2019 ఎన్నికల్లో అధికా రంలోకి వచ్చిన జగన్ టీడీపీ అధినేత చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో తన పవర్ చూపించాడు. ఇప్పుడు చంద్రబాబు కూడా అలాంటి మైండ్ గేమ్ నే మొదలు పెట్టి పులివెం దులపై ఫోకస్ పెట్టారట. ఇప్పటికే పులివెందుల నుంచి ఎమ్మెల్సీని గెలిపిం చుకొని ఉపుమీదున్న పార్టీలోకి మరింత మంది లీడర్లను కడప వేదికగా ఆహ్వానించడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పులివెందుల మున్సిపాలిటీలో ఇద్దరు కౌన్సిలర్లు పార్టీ మార గా..మరికొంతమంది కూడా అదే దారిలో ఉన్నట్లు టాక్ విన్పిస్తోంది.

# పాక్ చేతికి కీలక సమాచారం కశ్మీర్ - కన్యాకుమారి గూఢచర్య నెట్‌వర్క్!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 21**

పహల్గాం ఘటనపై భయంకర నిజాలు బయటపడుతున్నాయి. పాకిస్తాన్‌కు కీలక సమాచారం చేరవేసేందుకు ఇండియాలో కశ్మీర్ – కన్యాకుమారి గూఢచర్య నెట్‌వర్క్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 12 మందిని అరెస్ట్ చేయగా మరికొంతమందిని అదుపులోకి తీసుకోనున్నారు. పహల్గాం ఘటనపై భయంకర నిజాలు బయటపడుతున్నాయి. పాకిస్తాన్‌కు కీలక సమాచారం చేరవేసేందుకు ఇండియాలో కశ్మీర్ – కన్యాకుమారి గూఢచర్య నెట్‌వర్క్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 12 మందిని అరెస్ట్ చేయగా మరికొంతమందిని అదుపులోకి తీసుకోనున్నారు.

నార్త్ ఇండియానుంచే ఎక్కువ.

ఈ మేరకు పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారతదేశంలో పాకిస్తాన్ గూఢచర్య నెట్ వర్క్ గుట్టు బయటపడుతోంది. ముఖ్యంగా నార్త్ ఇండియా నుంచే పాక్ కోసం చాలామంది పనిచేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియా ఇన్ఫ్ యెన్సర్లు, సెక్యూరిటీ గార్డులు, టూరిస్టులపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ రెండు వారాల్లోనే దాదాపు 12 మందిని అరెస్ట్ చేశారు. ఈ నిందితులంతా భారత సున్నితమైన సమాచారాన్ని పాక్ ఇంటెలిజెన్స్ అధికారులకు అందించినట్లు విచారణలో బయటపడింది. ఇందులో ప్రధానంగా పంజాబ్‌లో 6, హరియాణాలో 5, ఉత్తర్‌ప్రదేశ్ ఒక్కరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇందులో ఇద్దరు మహిళలు కూడా ఉండటం విశేషం.

ఆన్‌లైన్ ద్వారా డబ్బులు తీసుకుని

ఇక హరియాణాకు చెందిన మహిళా యూట్యూబర్‌కు జ్యోతి మల్హోత్రాకు ఢిల్లీలోని పాక్ రాయబార కార్యాలయ అధికారి ఎహసాన్ ఉర్ రహీం అలియాస్ డానిష్‌తో సన్నిహిత సంబంధాలు ఉడటం సంచలన రేపుతోంది. రహీంను దేశంనుంచి బహిష్కరించారు. పంజాబ్ అజ్నాలాకు చెందిన



ఫలక్షేర్ మసిహ్, సూరజ్ మసిహ్ సరిహద్దు జిల్లాలోని ఆర్మీ కంటోన్మెంట్ సమాచారం, ఫొటోలు పాక్ అధికారులకు ఇచ్చినట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే పంజాబ్ మలేర్‌కోట్లాకు చెందిన గుజాలా, యమీన్ మహ్మద్ పాకిస్తాన్‌కు సైనిక రహస్యాలను అందించి ఆన్‌లైన్ ద్వారా డబ్బులు తీసుకున్నట్లు గుర్తించి వారిని అరెస్టు చేశారు.

గూఢచారుల అరెస్టులు

ఇక పంజాబ్‌కు చెందిన సుఖ్‌ప్రీత్‌సింగ్, కరన్‌బీర్‌సింగ్ 'ఆపరేషన్ సిందూర్', సైనిక కదలికలు, కీలక ప్రాంతాల సమాచారాన్ని ఐ ఎస్ ఐకి అందించినట్లు నిర్ధారించి అరెస్ట్ చేశారు. హరియాణా పానిపట్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న నౌమన్ ఇలాహికి ఐ ఎస్ ఐతో సంబంధాలున్నట్లు గుర్తించి అరెస్ట్ చేశారు. కైథల్ జిల్లా గుహ్లాలో పీజీ విద్యార్థి దేవేందర్ సింగ్ భారత ఆయుధాల ఫొటోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయగా ఇతన్ని అరెస్ట్ చేశారు. నుహ్ జిల్లాకు చెందిన 26 ఏళ్ల అర్మాన్ సైనిక సమాచారాన్ని పాక్ హైకమిషన్ ఉ ద్యోగికి పంపించడంతో అతన్ని అరెస్ట్ చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ బార్డర్ లో అక్రమ రవాణాకు పాల్పడుతున్న షాజాద్.. పాక్ వెళ్లి సమాచారం అందించినట్లు గుర్తించి అరెస్ట్ చేశారు. ఇతను సిమ్‌కార్డ్‌లు కొనుగోలు చేసి ISI ఏజంట్లకు అందించినట్లు గుర్తించారు.

# కరస్గుత్తి వైన్స్ సిండికేట్ దందా..

## పాత స్టాకు కొత్త రేటు.. రోడ్డుపైనే తాగి పడుతున్న యువకులు.. వైన్ షాప్ లో పనిచేస్తున్న బాల కార్మికులు

**నివాస్ న్యూస్/ నారాయణఖేడ్..**

నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కరస్ గుత్తి బార్డర్ కర్ణాటక సరిహద్దు కావడంతో, వైన్స్ షాప్ సిండికేట్ గా మారి. వైన్స్ షాప్ యాజమాన్యం, మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి ప్రతిరోజు వైన్స్ షాప్ నుంచి ఇష్టానుసారంగా మద్యం అమ్ముతున్నారు. క్వార్టర్ కు10నుంచి, ఆఫ్ 20, ఫుల్40 వరకు వైన్స్ యజమానులు బెల్టు షాపులు దగ్గర వసూలు చేస్తున్నారు. ఇక బెల్ట్ షాప్ యజమానులు, క్వార్టర్ కు 30 నుంచి 40 రూపాయలు, ఆఫ్ కు వచ్చేసి 60 నుంచి 80 రూపాయలు, ఫుల్ బాటిల్ కు వచ్చేసి 120 నుంచి 180 రూపాయలు వరకు సామాన్య ప్రజల దగ్గర ముక్కుపిండి మరి బెల్టు షాపు యజమానులు వసూలు చేస్తున్నారు. ఇంత తతంగం నడిచిన ఎక్స్చేంజ్ అధికారులు పట్టించుకున్న దాఖలు లేవు. స్థానిక , ఎక్సేంజ్ పోలీసులు నెల నెల మామూలు వసూలు చేస్తున్నారు. లేదంటే కేసులు నమోదు చేస్తామని బెల్టు షాపుల దుకాణాల యజమానులకు బెదిరిస్తున్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంనాగల్ గిద్ద, మండలం, కరస్ గుత్తి వైన్స్ షాపు నుండి, నేరుగా బెల్ట్ షాపులకు మద్యం తరలిస్తారు. కరస్ గుత్తి వైన్స్ షాప్, నారాయణఖేడ్ పరిధిలోనికి వస్తుంది. ఈ వైన్ షాప్లో బెల్టు షాపు దందా జోరుగా సాగు తుంది. వైన్స్ దుకాణంలో కొత్త స్టాకు మాత్రమే కొత్త రేట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పటికీ పాత బీర్లు తో పాటు మద్యాన్ని కొత్త ధర అమ్ముతున్నారు. ఇదేట్లా నీ వైన్ షాప్ అధికారులకు అడుగుతే ఇష్టముంటే తీసుకో లేకుంటే లేదని




బెదిరిస్తున్నారు. పాత స్టాకు కొత్త ధర ఎందుకు తీసుకుంటున్నవంటే ఇష్టముంటే తీసుకో లేకుంటే లేదని వైన్ షాపు యజమానులు ఇష్టానుసారంగా బెదిరిస్తున్నారు. ఎక్సేంజ్ అధికారులకు ఇంత తెలిసినప్పుడు కూడా పట్టించుకోవడం లేదన్నారు. కొనసాగుతుంది. వైన్ షాపుల్లో బాల కార్మికులు పనిచేస్తున్న సందర్భాలు అనేక ఉన్నాయి. నారాయణఖేడ్ పట్టణం తో పాటు మండలాలలో


ఎక్కడబడితే అక్కడ తాగినోళ్లకు తాగినంత గ్రామాలలో కోడి కూయక ముందే బెల్ట్ షాపులు తెరూసుకుంటున్నాయి. ఒకప్పుడు చాయి తాగే వ్యక్తులు దానికి బదులు మద్యం తాగుతున్నారు. మద్యం తాగి అనారోగ్యాలకు గురై యవ్వనం వయసులోని చిన్నబిన్నమవుతున్నారు. కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇంత జరుగుతున్న అధికారులకు పట్టించుకున్న దాఖలు లేవు. మామూళ్ల మత్తులోనే ఎక్స్చేంజ్ అధికారులు ఉ ండడంతో మాకేమి భయం అంటూ బెల్టు షాప్ యజమానులు దర్జగ బెల్ట్ షాపులు నడుపుతున్నారు.

బెల్ట్ షాపు యజమానులతో కుమ్మక్కై దందాజోరుగాకొనసాగిస్తున్నారు. గ్రామాలో మద్యం ఏరులై పారుతున్న పట్టించుకునే నాధుడే లేకపోయే, ప్రతిరోజు రోడ్డుపైన తాగి పడుతున్నారు. అయినా తాగిన మత్తులో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి బెల్ట్ షాపులను అరికట్టాలని, ప్రజలు కోరుతున్నారు.

# ఇంత పెద్ద నేత చనిపోవడం ఇదే తొలిసారి మావోయిస్టు అగ్రనేత కేశవరావు మృతిపై అమిత్ షా ట్వీట్

**చతిస్గడ్/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 21**

ఛత్తీస్‌గఢ్ లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మొత్తం 27 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు తెలిపారు. ఈ 27 మందిలో అగ్రనేత నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారని వెల్లడించారు. కేశవరావుపై రూ. 1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు. ఈ సందర్భంగా అమిత్ షా మరో కీలక ప్రకటన చేశారు. 2026 మార్చి 31వ తేదీ నాటికి దేశంలోనే మావోయిస్టులు అనే వారే లేకుండా చేస్తామని తెలిపారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ ద్వారా ఇప్పటివరకు 84



మంది మావోయిస్టులు లొంగిపోయారని, 50 మందికి పైగా అరెస్ట్ చేశామని చెప్పారు. మావోయిస్టు పార్టీ ఉద్యమానికి నంబాళ్ల కేశవరావు వెన్నెముకగా ఉన్నారని చెప్పారు. ప్రధాన కార్యదర్శి స్థాయి నేత మరణించడం 30 ఏళ్లలో ఇదే తొలిసారి అని అన్నారు. ఎలాగైనా అంతమొందించాలనే లక్ష్యంతోనే ముందడుగు వేశామని వెల్లడించారు.

# మహిళా కమిషన్ చైర్ పర్సన్ శైలజ రాయపాటి ఆకస్మిక తనిఖీలు



**గుంటూరు నివాస్ న్యూస్ మే 21**

ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ గుంటూరులోని శక్తి సదన్, సఖీ వన్ స్టాప్ సెంటర్, బాలల పరిరక్షణ విభాగం, గృహ హింస నిరోధక విభాగం, ఎన్టీఆర్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లను ఆకస్మికంగా పరిశీలించారు. శక్తి సదన్‌లో ఉండే బాధిత మహిళలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర నిధులతో మహిళలకు ఉపాధి అవకాశాలు, అవసరమైన సహాయాలు అందిస్తున్నామని తెలిపారు. గత వైసీపీ పాలనలో దిశా చట్టం పేరుతో మహిళలను మోసం చేశారని, కేంద్రం నిధులు మంజూరు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో బాధితులు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో మహిళల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేస్తామని, రాజధాని మహిళ రైతులపై జరిగిన దాడులపై త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.


# అలిపిరి పేలుడు సూత్రదారి నంబాల హతం



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మే 21**

20 ఏళ్ల క్రితం అలిపిరిలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై జరిగిన హత్యాయత్నానికి సూత్రధారి, మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు, ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో బుధవారం హతమయ్యాడు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన నంబాల, వరంగల్‌లోని ఆర్ఈసీలో ఇంజినీరింగ్ చదివి నక్సలైట్స్ ఉద్యమంలో చేరాడు. అలిపిరి దాడితో పాటు బలిమెల ఘటన, కిడారి సర్వేశ్వరరావు, సివేరి సోమ హత్యలలో కూడా అతనిదే కీలక పాత్ర. మావోయిస్టులుగా పరిణామమైన నక్సల్స్ ఉద్యమానికి కీలక వ్యూహకర్తగా నిలిచిన నంబాలపై రూ.1.5 కోట్లు రివార్డు ఉంది.

# సింహాచలం ఆలయ ప్రధానార్చకుడు రమణాచార్యులు మృతి



**సింహాచలం నివాస్ న్యూస్ మే 21**

శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి వారి దేవాలయ ప్రధానార్చకుడు (2) ఇరగవరపు రమణాచార్యులు (58) గుండెపోటుతో మరణించారు.రెండు రోజుల కిందట ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందారు. సుమారు మూడున్నర దశాబ్దాల పాటు సింహాచలేశుని పూజాది కైంకర్యాలలో విశేష సేవలందించిన అర్చకులు రమణాచార్యులు అకాల మరణం పట్ల సింహాచలం దేవస్థానం ఉద్యోగులతో పాటు గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. 98 వార్డు పద్మావతి నగర్ లో నివాసముంటున్న రమణాచార్యుల ఇంటికి వెళ్ళి ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సింహాద్రినాథుడు కుటుంబ సభ్యులకు ధైర్యాన్నివ్వాలని స్థానికులు గ్రామస్థులు, ఆలయ సిబ్బంది పలువురు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# అంధకారంలో సాలూరు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా) : పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణం గత మూడురోజులుగా అంధకారంలో ఉంది. విద్యుత్ శాఖ వైఫల్యం కారణంగా శ్యామలాంబ పండగ మూడు రోజులు విద్యుత్ లేక ప్రజలు విలవిల్లాడిపోయారు. తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బుధవారం నాటికీ విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలందరూ రహదారిపైకి వచ్చి రాస్తారోకో చేశారు. ట్రాన్స్‌కో ఎడిఇ రంగారావును అల్లువీధి రామమందిరంలో నిర్బంధించారు. విషయం తెలుసుకున్న సాలూరు పట్టణ, రూరల్ సిఐలు రామమందిరం వద్దకు వచ్చి స్థానికులను శాంతింపజేసి ఎడిఇని విడుదల చేశారు.

# జూలైలో స్థానిక సంస్థల ఎన్నికలు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 21**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణంలో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు ఎన్నికలపై స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. జూలైలో లోకల్ ఎలక్షన్స్ నిర్వహించే అవకాశం ఉందని చెప్పినట్లు సమాచారం. ప్రస్తుతం పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ సమావేశమవుతున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యేల పనితీరుపై సమీక్షిస్తున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచిస్తున్నారు.

# రెండున్నర ఏళ్ల బాలుడి తో బిల్డింగ్ పై దూకిన తల్లి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 21**

బంగారం చోరీ అవడంతో మనస్తాపానికి గురై రెండున్నరేళ్ల కుమారుడితో బిల్డింగ్ పైనుండి దూకిన తల్లి హైదరాబాద్ – చింతల్‌కుంటకు చెందిన సుధేష్ణ (28) ఈ నెల 16న బంధువుల శుభకార్యానికి వెళ్లగా, తన ఏడు తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి అవి దొరకకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన సుధేష్ణ.. తన రెండున్నరేళ్ల కుమారుడు ఆరుష్ కుమార్‌తో పాటు మూడో అంతస్తు నుంచి కిందకు దూకింది ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సుధేష్ణ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా.. బాబు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు

# నోటీసులు వస్తే. స్పందిస్తా



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 21**

కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై మాజీ సీఎం కేసీఆర్తో పాటు హరీష్ రావు, ఈటల రాజేందర్కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నుంచి నోటీసులు అందినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై మీడియా ఈటలను ప్రశ్నించగా.. తనకు ఎలాంటి నోటీసులు రాలేదని, నోటీసులు వస్తే.. ఆ అంశంపై స్పందిస్తానన్నారు. తనకు నోటీసులు అందాక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, తన అభిప్రాయాలను చెబుతానన్నారు. నోటీసులను చూడకుండా ఏమీ మాట్లాడలేనని స్పష్టం చేశారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 21**

తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కు ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణి స్తున్న హెలికాప్టర్ ను అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో పలు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పరిశీలనకు హైదరాబాదు నుంచి ఆయన హెలికాప్టర్లో బయలుదేరారు. ఈదురు గాలులు ఉరుములతో కూడిన వర్షం రావడంతో మేళ్ల చెరువులో దిగాల్సిన హెలికాప్టర్ కోదాడలోనే అత్యవసరం గా ల్యాండ్ అయింది, వాతావరణ శాఖ అధికారుల సూచన మేరకు అత్యవసరంగా ల్యాండ్ అయినట్టు తెలుస్తోంది. అనంతరం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ నుంచి హుజూర్ నగర్ కు రోడ్డు మార్గంలో వెళ్లిపోయారు.

# ఎన్ కౌంటర్ లో మావోయిస్టు అగ్రనేత మృతి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 21**

ఛత్తీస్ ఘడ్ లోని నారాయణపూర్ సరిహద్దు లో ఉన్న అడవుల్లో భద్రతా దళాలతో జరిగిన భారీ ఎన్ కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, నంబాళ్ల కేశవరావు, సహా 28 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలిసింది.. ప్రధాన కార్యదర్శి స్థాయి నేత ఎన్‌కౌంటర్‌లో మరణించడం 30 ఏళ్లలో తొలిసారని కేంద్రం హెూం మంత్రి అమిత్ షా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. మాధ్ ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం అంద దంతో బీజాపూర్, నారాయణపూర్, దంతేవాడ DRG బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే మావోయి స్టులు తారసపడి కాల్పులు జరపడం వల్ల భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయి. ఈ ఎన్ కౌంటర్ లో 28 మంది మవోయి స్టులు మరణించినట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ ఎదురు కాల్పుల్లో పోలీసు సహాయకుడు ఒకరు మృతి చెందినట్లు చత్తీస్?గఢ్ హెూంమంత్రి విజయ్ వర్మ తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన జవానుకు ప్రాణాపాయం లేదని వెల్లడించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం నుంచి భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీగా ఎదురు కాల్పులు జరుగుతున్నట్టు సమచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్‌కౌంటర్ లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. బసవరాజు ఉన్నారన్న సమాచారంతో మాధ్ ప్రాంతాన్ని బలగాలు చుట్టుముట్టినట్లు తెలుస్తోం ది. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు ఉందని పోలీసులు తెలిపారు. గణపతి రాజీనామాతో పార్టీకి సుప్రీం కమాండర్ బాధ్యతలను నంబాల కేశవరావు నిర్వహించారు. నంబాల కేశవరావు స్వస్థలం శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేట. తూర్పు గోదావరి, విశాఖలో మావోయిస్టు పార్టీలో పనిచేశారు. పీపుల్స్‌వార్ వ్యవస్థాపకుల్లో నంబాల కేశవరావు ఒకరు. మావో యిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ అధిపతిగా



నంబాల కేశవరావు పనిచేశారు. వరంగల్ ఆర్ఈసీలో నంబాల కేశవరావు ఇంజినీరింగ్ చదివారు. ఆయన తండ్రి ఉపాధ్యాయుడు. 1984లో ఎంటెక్ చదువుతూ పీపుల్స్ వార్ సిద్ధాంతల పట్ల నంబాల కేశవరావు ఆకర్షితుల య్యారు. గెరిల్లా యుద్ధం, ఐఈడీ పేలుడు పదార్థాల వినియోగంలో మావోయిస్టు పార్టీకి మూలస్తంభంగా ఉన్నారు. 1987లో బస్తర్ అడవుల్లో మాజీ ఎల్టీటీఈ, మాజీ సైనికుల వద్ద శిక్షణ తీసుకున్నారు. 2018 నవంబర్‌లో గణపతి రాజీనామా తర్వాత మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంబా ల బాధ్యతలు చేపట్టారు. 2010లో ఛత్తీస్‌గఢ్‌లో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల మృతి ఘటనకు నంబాల కేశవరావు సూత్రధారిగా ఉన్నారు.

# ఇది మామూలు విధ్వంసం కాదుఒకేసారి 50 బుల్డోజర్లతో ఒక్కరోజులోనే 8500 ఇండ్లు నేలమట్టం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 21**

ఆక్రమణలపై హైదరాబాద్ లో హైడ్రా దూకుడు ఎలా ఉంటుందో. అంతకు మించిన యాక్షన్ గుజరాత్ లో జరిగింది. ఒకేసారి 50 బుల్డోజర్లు. వరుసగా. క్యూలో వెళ్తుంటే. యుద్ధ ట్యాంకులు దూసుకొచ్చిన దృశ్యాన్ని తలపించింది. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 50 బుల్డోజర్లు దండయాత్రకు బయలుదేరినట్లుగా వెళ్లి ఆక్రమణలను కూల్చేయడం సంచలనంగా మారింది. గుజరాత్ లోని చందోలా సరస్సును ఆక్రమించి కట్టిన అక్రమనిర్మాణాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారు అహ్మదాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు. ఒకే రోజు 8 వేల 500 ఇండ్లను నేలమట్టం చేయడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అక్రమ నిర్మాణాలను కూల్చి వేసి మొత్తం 2 లక్షల 50 వేల చదరపు మీటర్ల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఒకేరోజు ఇన్ని ఇండ్లు కూల్చివేయడం ఈ మధ్య కాలంలో ఇదే ఫస్ట్ టైమ్. చందోలా సరస్సు ఆక్రమణలపై రెండో దశ కూల్చివేతలు సోమవారం (మే 19) ప్రారంభమయ్యాయని.. మంగళవారం 50 యాభై బుల్డోజర్లతో అక్రమంగా నిర్మించిన ఇండ్లను నేలమట్టం చేసినట్లు అహ్మదాబాద్ జాయింట్ కమిషనర్ జైపాల్ సింగ్ రాథోడ్ తెలిపారు. దాదాపు 99.9 శాతం ఆక్రమణలను కూల్చివేసినట్లు ఈ సందర్భంగా చెప్పారు. అక్కడ కేవలం కొన్ని మతపరమైన కట్టడాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. మున్సిపల్ కార్పోరేషన్ ఆదేనుసారం కూల్చివేతలు జరిపామని.. దీనిపై ఎవరూ స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు.

పహల్గాం ఘటన తర్వాత స్పీడ్ పెంచిన గుజరాత్ ప్రభుత్వ పహల్గాం ఉగ్రదాడి తర్వాత బంగ్లాదేశ్ కు చెందిన




వలసదారులను భారీ సంఖ్యలో పట్టుకుంది అక్కడి గుజరాత్ ప్రభుత్వం. ఏప్రిల్ 29, 30 తేదీలలో ఫస్ట్ ఫేస్ లో భాగంగా చాలా వరకు అక్రమనిర్మాణాలను బుల్డోజర్ల సహాయంతో కూల్చివేశారు. రెండో దశలో భాగంగా మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు 50 టీమ్స్ గా ఏర్పడి.. 7 జోన్లుగా విడిపోయి.. యాక్షన్ ప్లాన్ ప్రారంభించారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన కూల్చివేతలు సాయంత్రం వరకు కొనసాగింది. మొత్తం 350 మంది స్టాఫ్ ఈ భారీ యాక్షన్ ప్లాన్ లో పాల్గొన్నారు. భద్రత కోసం 3 వేల మంది పోలీసులను మోహరించి కూల్చివేతలు జరిపారు. మొదటి దశలో మొత్తం 210 అక్రమ వలసదారులను పట్టుకున్న అహ్మదాబాద్ పోలీసులు.. రెండవ దశలో మిగతా వారిని కూడా అదుపులోకి తీసుకోనున్నట్లు చెప్పారు. ఇల్లీగల్ నిర్మాణాల కూల్చివేతల వరకు బుల్డోజర్ యాక్షన్ కొనసాగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. అయితే 2010 కి ముందు నుంచి నివసిస్తున్న ప్రజలకు వసతి కల్పిస్తామని.. ఆ తర్వాత వచ్చిన వారు తట్టా బుట్టా సర్దుకోవాల్సిందేనని ప్రకటించింది గుజరాత్ ప్రభుత్వం.

# జర్నలిస్టుల జాతర రజితోత్సవ సంబురాలు అంబరాన్ని తాకాలి:టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్

## టిజె ఎఫ్ రజతోత్సవం పోస్టర్ ఆవిష్కరణ..

**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

జర్నలిస్టుల జాతర రజితోత్సవ సంబురాలు అంబరాన్ని తాకేలా జరుపుకుందామని టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం లో జర్నలిస్టుల జాతర పోస్టర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 31న హైదరాబాద్ లో జరుగనున్న జర్నలిస్టుల జాతర సంబురాలు విజయవంతం చేసేందుకు జర్నలిస్ట లు తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. టీయూడబ్ల్యూజె, టీజెఎఫ్ ఏర్పడి 25 ఏళ్లు పూర్తి అవుతున్నందున హైదరాబాద్ లో నిర్వహించే రజతోత్సవ సభకు భద్రాద్రి జిల్లా నుండి జర్నలిస్ట్ మిత్రులు పెద్ద ఎత్తున కదలిరావాలని అన్నారు. 2001మే లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మన యూనియన్ ఆవిర్భవించి0దని అన్నారు. ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందుండి తెలంగాణ సాధించడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. యూనియన్ ఏర్పడి 25 ఏళ్ళు పూర్తయినా సందర్భంగా హైదరాబాద్ లో 'జర్నలిస్ట్ ల జాతర 'నిర్వహిస్తున్నామని, ఈ జాతరకు అన్నీ రాజకీయ పార్టీల ముఖ్యలు హాజరవుతా రన్నారు. ఈ జాతరకు మనతో



పాటు జిల్లా నుండి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈసమావేశంలో టీయూడబ్ల్యూజె జిల్లా కార్యదర్శి మహమ్మద్ షఫీ, టెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, జిల్లా ఉపాధ్యక్షులు కాగితపు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి అచ్చిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకత్వం కొట్టి నవీన్, రమేష్,యాకుబ్ పాషా,సురేష్ శేఖర్,రాము, ప్రవీణ్, దుర్గ, శ్యామ్,, మోటమర్రి రామ కృష్ణ, శేఖర్, రాజ శేఖర్, రాజ్ కుమార్, ఆన్వర్, నాగరాజు,టిజె ఎఫ్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక శాఖ ప్రధాన కార్యాలయంలో అగ్ని ప్రమాదం

మంగళగిరి (గుంటూరు జిల్లా) :**నివాస్ న్యూస్ ప్రతినిధి** గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎపి ఆర్థిక శాఖ ప్రధాన కార్యాలయం నిధిభవన్‌లో బుధవారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ భవనంలో ఖజానా, వర్క్ అకౌంట్స్, పే అండ్ అకౌంట్స్, స్టేట్ ఆడిట్, ఎపిసిఎఫ్ఎస్ఎస్, ఎంఎపిజిఎల్ఐ విభాగాలున్నాయి. ఐదంతస్తులున్న నిధి భవన్‌లోని రెండో అంతస్తులో సెంట్రల్ ఎసిలో షార్ట్‌సర్క్యూట్‌తో క్షణాల్లో దట్టమైన పొగ వ్యాపించింది. అప్పటికే విధులకు వచ్చిన సుమారు వందలాది మంది ఉద్యోగులు ప్రాణభయంతో కిందకు పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో వచ్చి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. భవనం అద్దాలు పగలగొట్టి పొగ బయటకు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ఎపిసిఎఫ్ఎస్ఎస్ సివి రమణ మాట్లాడారు. ముఖ్యమైన చెల్లింపులకు సంబంధించిన దస్త్రాలన్నీ ఈ కార్యాలయంలోనే ఉన్నాయన్నారు. రెండవ ఫ్లోర్‌లో సోమవారం ఎజి వర్క్‌షాప్ నడిచిందని, దానికి సంబంధించిన ఫైల్స్ అన్నీ అక్కడే ఉన్నాయని తెలిపారు. ఎటువంటి ప్రాణానష్టం జరగలేదని, కానీ కంప్యూటర్లు, హార్డ్ డిస్కు, సిపియులు, మానిటర్లు ఎంతమేరకు డ్యామేజ్ అయ్యింది, అన్ని ఫైళ్ల ఆన్‌లైన్‌లు ఉండడం వల్ల మాన్యువల్‌గా ఎంత నష్టం జరిగిందో తెలియాల్సి ఉందన్నారు. నిధి భవన్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. అధికారులు సకాలంలో స్పందించడం వల్ల నష్టం జరగలేదన్నారు. మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫైర్ యాక్సిడెంట్లుగా కేసు నమోదు చేసినట్లుగా సిఐ డి వినోద్ కుమార్ తెలిపారు.

# ఆరో రోజూఅదే జోరుకాళేశ్వరంలో కిటకిటలాడుతున్న సరస్వతీ పుష్కర ఘాట్లు




భూపాల్ పల్లి జిల్లా నివాస్ న్యూస్ మే 21

జయశంకర్ భూపాలపల్లి/మహదేవ్‌పూర్, కాళేశ్వరంలోని సరస్వతీ పుష్కర ఘాట్లు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పుష్కరాల్లో ఆరోరోజైన మంగళవారం సైతం తెలంగాణతో పాటు ఏపీ, చత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, కర్నాటక నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఉదయాన్నే కాళేశ్వరానికి చేరుకున్న భక్తులు 'కాళేశ్వరస్య స్మరణం సర్వపాప వినాశనం' అంటూ త్రివేణి సంగమంలో పుష్కర స్నానమాచరించారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వరుడిని దర్శించుకున్నారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టిన చర్యలను ఎప్పటికప్పుడు ఆఫీసర్లు పర్యవేక్షిస్తున్నారు. మరో వైపు సరస్వతి పుష్కరాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సరస్వతీ నవరత్నమాల హారతి ఘట్టాన్ని ప్రతీరోజు ప్రత్యక్ష ప్రసారం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సుమారు అరగంట పాటు సాగే సరస్వతీ నవరత్నమాల హారతిలో తొమ్మిది ప్రత్యేక హారతులు ఇస్తారు.

# భద్రాద్రి జిల్లాలో పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభం



నివాస్ న్యూస్ కొత్తగూడెం

2025-26 విద్యా సంవత్సరం కు గాను, బడులు తెరిచే నాటికి విద్యార్థుల చేతుల్లో పాఠ్యపుస్తకాలు ఉండేలా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ చర్యలు ముమ్మరం చేసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచన మేరకు, బుధవారం డీఈఓ వెంకటేశ్వర చారి పాఠశాలలకు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.పాత కొత్తగూడెంలోని పుస్తక నిల్వ గోదాం నుండి రెసిడెన్షియల్ పాఠశాలలకు,గురుకుల పాఠశాలలకు, గిరిజన ఆశ్రమ పాఠశాలలకు, వివిధ ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలకు మరియు మండల విద్యా వనరుల కేంద్రాలకు అక్కడనుండి పాఠశాలలకు చేరవేయనున్నట్లు తెలిపారు. జిల్లాకు 5,08,400 పాఠ్యపుస్తకాలు అవసరం ఉండగా ఇప్పటివరకు 4,01,875 (79%) శాతం పుస్తకాలు జిల్లాకు చేరినట్లు వివరించారు. మే నెల చివరి వారము వరకు అన్ని పుస్తకములను పంపిణి చేసే ఆలోచనలో ఉన్నామని తెలిపారు.


# మే 22న తిరుమలలో హనుమజ్జయంతి వేడుకలు



తిరుమలనివాస్ న్యూస్ మే 21

తిరుమల, 2025 మే 20ప్రతి సంవత్సరం వైశాఖ మాసం బహుళదశమినాడు తిరుమల క్షేత్రంలో ఘనంగా నిర్వహించే హనుమజ్జయంతి వేడుకలు ఈ ఏడాది మే 22వ తారీఖున టీటీడీ అత్యంత వైభవంగా నిర్వహించనుంది. శ్రీవారి ఆలయానికి ఎదురుగానున్న శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి, కాలినడకబాటలో ఏడవ మైలు వద్ద ఉన్న శ్రీప్రసన్న ఆంజనేయస్వామి వారికి హనుమజ్జయంతినాడు ప్రత్యేక పూజలు జరుగనుంది. తిరుమలలోని జాపాలి తీర్థంలో కూడా హనుమజ్జయంతి ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా సాంప్రదాయానుసారం టీటీడీ తరపున శ్రీ జపాలి హనుమాన్ కు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. కాగా మొదటి ఘాట్‌రోడ్డులోని ఏడవమైలు వద్ద ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి నిలువెత్తు విగ్రహానికి అదే రోజు సాయంత్రం 3 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను టీటీడీ నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు టీటీడీ భక్తులు, స్థానికుల సౌకర్యార్థం ఉచిత రవాణా సౌకర్యాన్ని తిరుమల నుండి ఏడో మైలుకు, తిరిగి తిరుమల చేరడానికి కూడా కల్పిస్తున్నది. టిటిడి ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.

# నారాయణపూర్ అడవుల్లో భారీ ఎన్ కౌంటర్?



చత్తీస్ ఘడ్ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 21

చత్తీస్ ఘడ్ లోని నారాయణపూర్ జిల్లాలో భద్రత దళాలు మావోయిస్టు ల మధ్య భారీ ఎన్కౌంటర్ జరిగింది, ఇందులో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. మరి కొంతమందికి గాయాలైనట్లు తెలిసింది. దీంతో ఆపరేషన్ కగార్ తో ఉనికిని కోల్పోయే పరిస్థితుల్లో ఉన్న మావో యిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలినట్లు తెలుస్తుంది.. ఇవాళ ఉదయం నుండి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో జరుగుతోన్న భీకర ఎదురుకాల్పుల్లో సుమారు 20మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళితే.. అబూజ్‌మడ్ అడవులు, నారాయణ పూర్, దంతెవాడ, బీజాపూర్, కొండగావ్ జిల్లాల పరిధిలో మావో యిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు రంగంలోకి దిగిన డీఆర్జీ జవాన్లు ఇవాళ తెల్లవారు జాము నుంచే కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. అయితే, నారాయణపూర్ జిల్లా అటవీ ప్రాంతంలో వారికి పెద్ద సంఖ్యలో మావోయిస్టుల ఎదురు పడగా.. ఇరువర్గాల మధ్య భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ క్రమంలోనే డీఆర్జీ జవాన్లు మావోయిస్ట్ అగ్రనేతలను చుట్టుము ట్టినట్లుగా తెలుస్తోంది. జరిగిన ఎదురుకాల్పుల్లో సుమారు 25 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లుగా ప్రాథమి కంగా సమాచారం అందు తోంది. అయితే, డీఆర్జీ జవాన్లకు మావోయిస్టులకు మధ్య తగ్గేదే లేదు అన్న ట్లుగా ఇవ్వాళ ఉదయం నుంచి భద్రత దళాలకు మావోయిస్టులకు హోరా హోరీగా ఎదురు కాల్పులు జరుగుతున్నాయి.

# పలుమార్లు ప్రభుత్వాన్ని మోసం చేసిన 'జర్నలిస్ట్ మోసగాడు'.

తెలంగాణ హైకోర్టు కు సైతం తప్పుడు సమాచారం ఇచ్చిన తహసీల్దార్.
మోసం చెయ్యడం అంటే ఈ 'జర్నలిస్ట్ మోసగాడికి' మంచినీరు త్రాగినట్టు.!!!
గతంలో ఈ 'జర్నలిస్ట్ మోసగాడి' పై పోలీస్ స్టేషన్లో కేసులు.




సంగారెడ్డి , మే 19, నివాస్ న్యూస్....


ప్రభుత్వ ఉద్యోగుల తో కుమ్మక్కై పాత్రికేయుల అర్హతల ప్రమాణాలు పాటించకుండా, తప్పుడు సమాచార ప్రమాణ పత్రాల ఆధారంగా రెండొవసారి ఇండ్ల స్థలాలను లబ్ది పొందిన 'జర్నలిస్ట్' పై చర్యలు తీసుకోవాలని 'పిర్యాదు దారుడు ఈశ్వర్' ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసాడు. గతంలో అవకాశాలను అనుకూలంగా మార్చుకున్న '10 టివి రిపోర్టర్ పి. వి రావు' అనే మోసగాడు కావాలనే దురుద్దేశంతో ప్రభుత్వ అధికారులను సైతం ప్రభావితం చేసి అవినీతికి పాల్పడి ప్రొసీడింగ్స్ నెం. బి / 2246 / 2023 తేదీ. 26-07-2023 ద్వారా అక్రమంగా 'ఇంటి స్థలం పట్టాలను' కేటాయింపులు పొందాడని తెలిసింది. కేటాయించిన ఇంటి స్థలం పట్టాలు, అట్టి పట్టాల ద్వారా సంబంధిత గ్రామ పంచాయతీ ద్వారా అక్రమంగా ఇంటి నిర్మాణ అనుమతులు పొందాడని తెలిసింది. ఎలాంటి నిర్మాణాలు జరుపకుండానే, నిర్మితం లేని ఇండ్లకు ఇంటి నంబర్లు కూడా పొందాడని తెలిసింది. ఈ మోసగాడు ప్రభుత్వానికి తప్పుదోవ పట్టించి పచ్చి మోసం చేసినట్టు.. ప్రత్యేక్షంగా, పరోక్షంగా క్రిమినల్ ఆక్టివిటీస్ చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నట్టు సమాచారం అందింది.

ఈ మోసగాడి తో ప్రభావితం అయిన తహసీల్దార్ అధికారి ఈ క్రిమినల్ చర్యలో భాగంగా సాక్షాత్తు 'తెలంగాణ హైకోర్టు కు' సైతం రిట్ పిటిషన్ నం 24007/ 2023, తేదీ. 29/08/2023, నాడు తహశీల్ధార్, ఫరహీన్ షేక్, ద్వారా వ్రాతపూర్వకంగా తప్పుడు సమాచారం కౌంటర్ అఫిడవిట్ ఫైల్ చేసే విధంగా ప్రభావితం చేశారని, ' పిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిసింది. గతంలో ఈ 'జర్నలిస్ట్ మోసగాడు' చేసిన మోసాలపై పోతిరెడ్డిపల్లి రురల్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు కబడ్డాయని తెలిసినది. ఈ రకంగానే తప్పుడు ప్రమాణ పత్రాల ద్వారా అధికారులకు మోసంచేస్తూ పలు చోట్ల ప్రభుత్వ పథకాల పేరిట ఇండ్ల స్థలాలు కొట్టేయడంలో '10 టివి రిపోర్టర్ పి. వి రావు' మంచి ప్రవీణ్యం వున్నదని సహచర పాత్రికేయులు చురకలు అంటిస్తుంటారనే విషయం సంగారెడ్డి లో గల పాత్రికేయులకు విదితమే. లోతనై విచారణ చేపడితే ఈయన గారికి 'ఖమ్మం జిల్లా' లో కూడా ప్రభుత్వం ద్వారా ఇండ్ల స్థలాలు లబ్ది పొందివున్నాడనే నిజం నిప్పులాగా బయటికి వస్తుందని సాటి పాత్రికేయులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

అర్హత కలిగిన పాత్రికేయులకు రావలసిన ప్రభుత్వ లబ్దిని రాకుండా మోసం చేసిన ఈ మోసగాడికి తగిన శాస్తి జరుగవలసిందేనని నష్టం జరిగిన సాటి పాత్రికేయులు బహిరంగంగానే శపిస్తున్నారు. ఏదేమైనప్పటికీ పూర్తి విచారణ చేపట్టి తగిన విధంగా చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్టు పిర్యాదు దారుడు తెలియచేసాడు.

# భారతీయ ఐటి విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ

దివంగత స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి భారత రత్న రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి




మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 21

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనస రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుపెద్దలు పైడాకుల అశోకన్న సూచనల మేరకు, బుధవారంరోజు మంగపేట మండల కేంద్రం లో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయతుళ్ళ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి విచ్చేసి స్వర్గీయ భారత మాజీ ప్రధాన మంత్రి భారత రత్న రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతు మన ప్రియతమా నేత భారతరత్న స్వర్గీయ భారతదేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి రోజున జాతీయ శోక దినంగా పాటిస్తారు ఆగస్టు 20 1944న ముంబైలో జన్మించారు ఆయన ఇందిరా గాంధీ , కుమారుడు మరియు నెహ్రూ / గాంధీ ఇలా కుటుంబ సభ్యుడు 1984 నుండి 1989 వరకు ప్రధానమంత్రిగా భారతదేశానికి విశిష్ట సేవలు అందించారు అదేవిధంగా రాజీవ్ గాంధీ ఆధునిక భారతదేశ నికి ఆర్కిటిక్గా పేరుపొందారు, కమ్యూనికేషన్, టెక్నాలజీ రంగాల్లో విప్లమాత్మకంగా మార్పులు తీసుకొచ్చారు అతని మరణం భారతదేశ చరిత్రలో ఒక మహత్తర నష్టంగా పరిగణించబడుతుంది అదేవిధంగా భారతదేశంలో కంప్యూటర్లను విస్తృతంగా ప్రవేశపెట్టారు 1984లో కంప్యూటర్ పాలసీ ప్రకటించి ఐటి పరిశ్రమలకు బీజాలు వేశారు, ఎంటిఎన్ఎల్ టెలికాం డిపార్ట్మెంట్ సోదరులు చేపట్టి ఫోన్ సేవలను మెరుగుపరిచారు, 1980 లోనే ఆర్థిక స్వేచ్ఛకు మార్గం సిద్ధం చేశారు 1991 సంస్కరణలకు పునాది వేశారు, 1985లో ఎస్ ఏ ఏ ఆర్ సి స్థాపనకు కృషి చేశారు స్థానిక సోపరిపాలన బలపరిచారు దేశవ్యాప్తంగా టీవీ ప్రసారాలు ప్రారంభించారు ట్రాక్ మ్యూజిక్ టెలిఫోన్లో వినియోగాన్ని ప్రజాదరణకు తీసుకొచ్చారు, రాజీవ్ గాంధీ ఆధునిక భారతదేశ నిర్మాతగా గుర్తించబడ్డారు ఆయన విధానాలకు 1990లో ఆర్థిక సంస్కరణకు మార్గదర్శకమయ్యాయి , రాజీవ్ గాంధీ అంటే మార్పు యువశక్తి ఆధునిక భారతదేశ స్వప్నం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిళా జయరాం రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో.. జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# డాక్టర్ పోరిక రాజేంద్ర కుమార్, డాక్టర్ సమ్మయ్య నాయక్ ఆధ్వర్యంలో డిసేబులిటీ ఉన్నవాళ్లకి అవగాహన సదస్సు







హైదరాబాద్ జిల్లా మే 21 నివాస్ న్యూస్ ప్రతినిధి:-

ఈ స్టేట్ గవర్నమెంట్ డిసేబులిటీ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ కి మరియు వార్డెన్సుకి హాస్టల్ వార్డెన్స్ కి మరియు కొందరు ఎన్జీవోస్ కి సంస్థల వారికివ్ సెంట్రల్ గవర్నమెంట్ యొక్క స్కీమ్స్ ఏమేమి ఉన్నాయి, అంటే డిసేబులిటీ ఉన్నవాళ్లకి హియరింగ్ మరియు వాక్కు డిజేబులిటీ ఉన్నవాళ్లకి ప్రత్యేకంగా ఎటువంటి స్కీమ్స్ ఉన్నాయి సెంట్రల్ గవర్నమెంట్ తరఫున మరియు ఆ స్కీమ్స్ యొక్క ఉపయోగం ఏంటి వాటిని ఎలా మనము సద్వినియోగం పరుచుకోవాలి, పుట్టుకతో డిజేబులిటీ ఉన్న పిల్లలను, వినబడని పిల్లలు, ట్రాన్స్లేటర్ మరియు ఓల్డ్ పీపుల్ అందరికీ, పుట్టుకతో డీజేబిలిటీ ఉన్నవాళ్ళకు సత్వరగా గుర్తించడము తర్వాత సత్వరగా వాళ్లకు ట్రీట్మెంట్ అందించడం మరియు వాళ్ళ యొక్క స్పీచ్ తెరపి ఆడిటరీ వెర్బల్ థెరపీ ఆడిటరీ ట్రైనింగ్ ఇప్పించడము తర్వాత వాళ్లకు ఈ కాక్లియర్ ప్లాంట్ సర్జరీ అనేది ఫ్రీ అండర్ అడీప స్కీం డివైసెస్మెంట్ అండ్ ఫిట్టింగ్ ఆడిప్ స్కీం ద్వారా సెంట్రల్ గవర్నమెంట్ స్కీం ద్వారా ఇప్పించడము, 3 సంవత్సరాల వరకు ఫ్రీ స్పీచ్, లోపం ఉన్న పిల్లలు రావడానికి రవాణా చార్జీలు ఇప్పించడము ఆ తర్వాత ఈ స్పీచ్ డిజేబులిటీ ఉన్నవాళ్లకి ఎలక్ట్రో లారెన్స్ పరికరం ఇప్పించడము ఫ్రీగా, తర్వాత ఇయరింగ్ ఎయిడ్స్ అంటే వినికి యంత్రాలు ఇప్పించడము, ప్రభుత్వం నుంచి ఈ సర్వీసెస్ ని తీసుకోవచ్చని దానిమీద అవగాహన కార్యక్రమము డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ యొక్క కాన్ఫరెన్స్ హాల్లో పోరిక డాక్టర్ రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమము ఇప్పించడం జరిగింది, దాదాపు ఒక 50 మంది పాల్గొన్నారు యు డి ఐ డి కార్డు ఉ నికి డిసబిలిటీ ఐడెంటిటీ కార్డ్ ఎలా మనము ప్రతి ఒక్క డిజేబులిటీ ఉన్న వ్యక్తులకు ఎలా అందించవచ్చు ఆన్లైన్ ద్వారా ఎలా ఆ సహకారం తీసుకోవాలి ఎలా అప్లై చేయాలి. ఈ యూనిట్ ఐడెంటిటీ కార్డు వల్ల ప్రతి ఒక్కరికి సర్వీస్, ఇంతకు ముందు పరికరం తీసుకున్నారా లేదా వాళ్ళు ఎక్కడ వెళ్లి ఈ డిజేబులిటీ సర్టిఫికెట్ తీసుకోవాలి మరియు ఈ సెంట్రల్ గవర్నమెంట్ స్టేట్ గవర్నమెంట్ యొక్క స్కీమ్స్, ఎవరికీ ఈ ప్రాబ్లం ఎక్కువ ఉంది, ఎవరికి ఈ నీడ్ ఎక్కువుంది, సహకారం ఎలా గవర్నమెంట్ అందించాలి ఏంటి, వీటి గురించి కూడా చెప్పడం జరిగింది దాంతోపాటు (ఒక్క ఇంప్లాంట్ ఖరీదు 7 లక్షలు, సెంట్రల్ గవర్నమెంట్ ఇప్పటివరకు 6,500 సర్జరీలు సక్సెస్ఫుల్గా చేసింది స్టేట్ గవర్నమెంట్ మన ఆంధ్ర, తెలంగాణ కూడా ఆరోగ్యశ్రీ స్కీం కింద ఇటువంటి సర్జరీ ప్రోగ్రామ్ కూడా చేపట్టడం జరుగుతుంది ఆల్రెడీ వినికిడి లోపం ఉన్న వాళ్లకు స్పీచ్ ప్రాబ్లం ఉన్నవాళ్లకి ఎలా మనము ఈ స్కీమ్స్ ని వినియోగించుకొని వాళ్లకి ఎలా సహకార అందించవచ్చు వా ఆ వ్యక్తిని డిజేబుల్ వ్యక్తిని ఎలా ఎంపవర్, ఎలా వాళ్లకు చైతన్య పరచ0, అవగాహన కార్యక్రమం నిన్న అవేర్నెస్ ప్రోగ్రాం ఫర్ డిసేబులిటీ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ కి డాక్టర్ పోరిక రాజేంద్రకుమార్ అవగాహన ప్రోగ్రాం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్ ఐ ఎం హెచ్ తరఫున డాక్టర్ సమ్మయ్య నాయక్ కూడా వాళ్లకు క్లాస్ తీసుకోవడం జరిగింది చాలా మంచిగా చక్కగా నిర్వహించారు వాళ్ళందరికీ మంచిగా ప్రోగ్రామ్ సక్సెస్ఫుల్గా చేయడం జరిగింది, వాళ్ళందరికీ అవగాహన కల్పించడం జరిగింది ఈ అవకాశం ఇచ్చిన వాళ్ళ హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ తెలంగాణ గవర్నమెంట్ డిసేబులిటీ డిపార్ట్మెంట్ కి నా కృతజ్ఞతలు అలాగే ఈ విషయాన్ని ప్రచురింపజేస్తున్న నా మిత్రులు, సీనియర్ జర్నలిస్ట్ రాజు నాయక్ మరియు వారి బృందానికి ఆ ఎడిటర్ బృందానికి, న్యూస్ పేపర్ బృందానికి నా కృతజ్ఞతలు ధన్యవాదాలు....

# ప్రజల హృదయాలల్లో చెరగని ముద్ర వేసుకున్న కీ.శే పసుపులేటి చలమయ్య కీ.శే పసుపులేటి లక్ష్మీదేవి....

ఉమ్మడి కడప జిల్లా మే, 21 నివాస్ న్యూస్ ప్రతినిధి:-



చాపాడు మండలం తప్పెట ఓబాయపల్లెలో జన్మించి పుట్టిన 15 సంవత్సరాల నుంచి ఎండ అనక వాన అనక కష్టపడి శ్రమిస్తున్న శ్రామికుడు చలమయ్య అతనికి చిన్న ఓయస్సు లోనే వివాహం కావడం లక్ష్మీదేవి వివాహం చేసుకున్న తర్వాత చానా వడిదుడుగులు ఎదురైనా వారిద్దరూ కలిసి మెలసి కష్టపడి ప్రజల్లో ఒక పేరు సంపాదించుకున్నారు చలమయ్య అంటే మైదుకురు నియోజకవర్గం చుట్టూ మారుమూల పల్లెలో అందరికీ తెలిసినవాడు చిన్నపిల్లవాడి నుంచి దాదాపు 90 సంవత్సరాల వయసు ఉన్న వారందరికీ చలమయ్య అంటే ఒక మంచి గుర్తింపు ఉంది ఎంత ఎత్తు ఎదిగిన... అంత ఒదిగి ఉండే మనస్తత్వం, నిరాడంబరత్వం, ఆచారాలు సాంప్రదాయాల పట్ల గౌరవం... ఇంకో రెండు...మూడు గంటలైనా శ్రద్ధగా కూర్చొని చేయగలిగిన ఓర్పు.. సందర్భానుసార హాస్యస్ఫూర్తి... ఇవి మీదగ్గర నుండి నేర్చుకోవాల్సిన గుణాలు తనదైన శైలిలో శాశ్వత ముద్ర, ధైర్యానికి నిలువెత్తు రూపం, ప్రత్యేర్థుల గుండెల్లో సింహ స్వప్నం, నమ్మి వచ్చిన ప్రతి ఒకరికి తనదైన శైలిలో న్యాయం చేకూర్చే మన మైదుకూరు నియోజకవర్గం శ్రామికుడు చలమయ్య లక్ష్మీదేవి దంపతులకి ఇద్దరు కుమారులు పసుపులేటి మల్లేష్ అందరిలో కలిసి మెలిసిపోయే వ్యక్తి చిన్న కుమారుడు మనందరికీ తెలిసిన వాడే ఆ చిన్న కుమారుడు తనకు ఉన్న జీవితం లోనే పదిమందికి పంచి పెట్టాలి ఒక గొప్ప మనసు ఉన్న వినోద్ మనుషులం అని మరచి పోతున్న ఈ సమాజంలో పసుపులేటి చలమయ్య లక్ష్మీదేవి మంచి మనసుతో కుటుంబమంతా కలసి అబాగ్యులకు అనాధలకి నిరుపేదలకి మతిస్థిమితం లేని వారికి గాయాలై మలమూత్రాదులు అలానే విసర్జిస్తున్న వారందరికి సొంత అన్నగా తండ్రిగా భావించి ఆకలి తీర్చి మానవ సేవయే మాదవ సేవ అన్న పదానికి అర్థం తెలుపుతున్న చలమయ్య కుమారుడు వినోద్ సేవలు అమోఘం

# నందమూరి తారక రామారావు కళాపరిషత్ నాటకోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు





వినుకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి వినుకొండ నందమూరి తారక రామారావు కళాపరిషత్ నాటకోత్సవాలు రెండవ రోజు మంగళవారం సందడిగా నిర్వహించారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన గోనుగుంట్ల సత్యనారాయణ మక్కెన చినరామయ్య కళాపరాంగణంలో జనసేన వీర మహిళలు జ్యోతి వెలిగించగా ఆ పార్టీ నియోజకవర్గ బాధ్యుడు కొంజేటి నాగ శ్రీను జిల్లా కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు నటరాజ పూజ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం కళాకారులు నాటికలు ప్రదర్శించారు పొట్ల రాధాకృష్ణమూర్తి పారా లక్ష్మయ్య మాదినేని ఆంజనేయులు నాటక ప్రదర్శనలను నగదు ప్రోత్సాహం అందజేశారు కళాపరిషత్తు అధ్యక్షులు న్యాయవాది రామకోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి ముత్తినేనిగిరి బాబు కార్యక్రమ నిర్వాహకుడు మాజీ ఎంపీపీ గొల్ల వెంకట కోటయ్య వారికి సహకరించారు సామాజిక మాధ్యమాలకు బానిస కావద్దు వాట్సాప్ ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ వంటి సామాజిక మాధ్యమాలను అవసరం మేరకే వినియోగిస్తే నష్టం లేదు అలా కాకుండా 24 గంటలు వాటిలో మునిగి సంసారాన్ని నిర్లక్ష్యం చేస్తే ఎదురయ్యే పరిణామాలను కంటికి కంటినట్లు యువభేరి థియేటర్స్ హైదరాబాదు వారి “నా శత్రువు” నాటిక చక్కటి సందేశాన్ని ఇచ్చింది అక్కల తామేశ్వరయ్య రచించగా వద్దాది సత్యనారాయణ దర్శకత్వం వహించారు మరో నాటిక “మా ఇంట్లో మహాభారతం” లో పాతిక ఎకరాల పొలం ఉండి వ్యవసాయం చేస్తున్న యువకులకు పెళ్లిళ్లు కావడం కష్టంగా ఉందని పదివేల జీతంతో పట్నంలో ఉద్యోగం చేస్తున్న వారిని వివాహం చేసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు అన్నది ఈ నాటిక వితివృత్తం ఇలాగే కొనసాగితే పొలం పండించేవారు ఉండరని చివరికి బస్తా డబ్బులు ఇచ్చిన గింజలు కొనలేని పరిస్థితి దాపురిస్తుందన్న సందేశాన్ని ఇచ్చింది మద్దుకూరి ఆర్ట్స్ చిలకలూరిపేట కళాకారులు ప్రదర్శించిన హాస్య భరితమైన ఈ నాటికను మద్దుకూరి రవీంద్ర రచించగా నడింపల్లి వెంకటేశ్వర్లు దర్శకత్వం వహించారు హైదరాబాద్ సిరిమువ్వ కల్చరర్ వారు “హక్కు” నాటికను కళాకారులు ప్రదర్శించారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చీఫ్ విప్ మాజీ శాసనసభ్యులు మక్కిన మల్లికార్జునరావు పాల్గొని నాటక కళాకారులకు పారితోషకం అందజేశారు

కార్యనిర్వకులు ముత్తినేని. గిరిబాబు, బొల్ల. వెంకట కోటయ్య, లాయర్ రామకోటేశ్వరరావు, లగడపాటి. వెంకట్రావు, మంద. మరియబాబు, గాలి. రేవతి శ్రీనివాసరావు, పెనుగొండ. శ్రీనివాసరావు, లాయర్. సైదారావు, వార్డు కౌన్సిలర్ దస్తగిరి షకీలా, పీవీ. సురేష్ బాబు, 32 వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి. లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఇది కరకట్ట రూటు బస్సు - దీని యవ్వారం తుస్సు.. తుస్సు..!

మోపిదేవి (కృష్ణా) : నివాస్ న్యూస్ ప్రతినిధిఅవనిగడ్డ విజయవాడ మధ్య కరకట్ట రూట్ నడుస్తున్న బస్సులు ఎప్పుడు, ఎక్కడ, ఎలా ఆగిపోతాయో తెలియక ప్రయాణికులు గమ్యం చేరడానికినానా అవస్థలు పడుతున్నారు. ఈ రూట్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండడం, డిపోలో షెడ్యూల్ టైం కి బస్సులు ఇవ్వకపోవడం, బస్సులు నిర్వహణ సరిగా లేకపోవడం, తదితర కారణాలతో 50 మందితో వెళ్లాల్సిన బస్సు 100 మందితో కిక్కిరిసి కుయ్యో మొర్రో అంటూ దున్నపోతుల బండిని తలపిస్తున్నాయి. బుధవారం ఉదయం కొత్త బస్సు నడకుదురు వంతెన వద్ద వెనక టైర్ పంచరు పడి ఆగిపోయింది. వెనక వచ్చే బస్సులో ఆ ప్రయాణికులందరినీ ఎక్కించేసరికి ఆ బస్సు విజయవాడ చేరడానికి మూడు గంటల సమయం పట్టింది. దారి పొడవునా ప్రతి స్టేజీలో ఎక్కే వాళ్లే గాని దిగేవారూ లేరు. ఎక్కడ కమాన్ కట్టలు విరిగిపోతాయో అని డ్రైవర్ బిక్కు బిక్కు మంటూ బస్సు తోలే పరిస్థితి వచ్చింది. కండిషన్ గల బస్సులు తిప్పడంలో అవనిగడ్డ డిపో యాజమాన్యం తీవ్రంగా విఫలం అవుతుందని ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. ఆఫీసులకు వెళ్లేవాళ్లు





ఆలస్యం అయిపోతుందని ఆబ్సెంట్ పడిపోతుందని నానా హైరానా పడిపోతున్నారు. అవనిగడ్డ డిపో యాజమాన్యం కరకట్ట రూట్లో తిరిగే బస్సులను సక్రమంగా సన్నద్ధం చేసి సమయానికి గమ్యం చేరేలా నడపాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉపాధి ఉసురు తీస్తున్న కేంద్ర ప్రభుత్వం పది వారాలుగా బిల్లులు నిల్

అనకాపల్లి:నివాస్‌న్యూస్ ప్రతినిది

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టానికి కేంద్రం ప్రభుత్వ ఉసురు తీస్తు చట్టానికి తూట్లు పొడుస్తోందని, ఇప్పటి వరకు పది వారాలు నుండి బిల్లులు చెల్లించకుడా కూలిల పొట్టకోడుతుందని ఇప్పటి వరకు రాష్ట్రాల అజమాయిషీలో ఉన్న ఈ పథకం నిర్వహణ పూర్తిగా కేంద్రం చేతికి వెళ్లనుందని, ఇకపై పనుల కల్పన, అంచనాల ప్రక్రియను కేంద్రమే పర్యవేక్షించనుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వెంకన్న పేర్కొన్నారు. బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు 100 రోజుల ఉపాధికి గ్యారెంటీ కల్పించాలని, ఉన్న ఊళ్లోనే పనులు కల్పించాలనే డిమాండ్లు తో దేశవ్యాప్తంగా ఎన్నో పోరాటాలు వామపక్ష ప్రజా సంఘాల ఒత్తిడితో యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు. దీనిపై 2005 లో చట్టం రూపొందించింది. ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్ల ద్వారా పనులు కల్పించేలా చేసిందని అన్నారు ఏపీఓ, ఎంపీడీఓలకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించి పనుల కల్పన నుంచి, బిల్లుల చెల్లింపుల వరకూ అన్నీ ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోనే నడిచేలా చర్యలు తీసుకుందని తెలిపారు ఏదైనా గ్రామంలో కూలీలకు పనులు కల్పించాలంటే ఆయా గ్రామ పంచాయతీలు సామూహికంగా ఒక సంవత్సరంలో చేపట్టాల్సిన పనులను గుర్తించే వెసులు బాటు కల్పించారని తెలిపారు.దీనినే సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ అంటారని తెలిపారు దీనిని గ్రామ కార్యదర్శి నిర్వహించాలి. ఉపాధి హామీ చట్టం-2005 ప్రకారం గుర్తించిన పనులను గ్రామ పంచాయతీ, మండల,జిల్లా పరిషత్ తీర్మానాల అనంతరం మంజూరు చేయాలి.ఇప్పటి వరకూ ఇదే ప్రక్రియ కొన సాగుతోందని



తెలిపారు.ఇప్పుడు కేంద్రం ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన యాప్ తో ఇవన్నీ కనుమరుగు కానున్నాయని తెలిపారు ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా కేంద్రం తన ఆధీనం లోకి తీసుకునేందుకు యుక్త ధార పేరిట సరికొత్త మొబైల్ యాప్ తీసుకోస్తుందనీ అన్నారు.దీని ద్వారా దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పనులను తన అజ మాయిషీలో,నిర్వహించేందుకు కేంద్రం సర్వం సిద్ధం చేసిందని తెలిపారు ఏ రాష్ట్రంలో ఎలాంటి పనులు జరుగుతున్నాయి ఏ ప్రాంతంలో ఏపని ఎప్పుడు పెట్టాలి.అంచనాలు ఎలా వేయాలి.బిల్లులు చెల్లింపులు ఎలా జరగాలనే అంశాలన్నింటినీ ఈయాప్ ద్వారా ఢిల్లీలో కూర్చునే కేంద్ర ప్రభుత్వ అధికారులు నిర్ణయించే అవకాశం కలుగు తుందని తెలిపారు.ఆర్థిక సంవత్సరం మొత్తానికి అవసరమైన లేబర్ బడ్జెట్‌కు ఆమోదం తెలుపుతుందని అన్నారు. కూలీలు చేయాల్సిన పనులన్నీ కేంద్రమే గుర్తించి పనులు చేపట్టిన కూలీలకు కేంద్రమే నేరుగా బిల్లులు చెల్లిస్తుందని అన్నారు యుక్తధార మొబైల్ యాప్ వినియోగం ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు తోలి దశలో జిల్లా వ్యాప్తంగా మండలానికో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని అమలు చేస్తున్నారని తెలిపారు అనంతరం రెండో దశలో జిల్లాలోని అన్ని గ్రామాల్లోనూ దీనిని అమల్లోకి తెస్తుందని అన్నారు ఇప్పటికే రాష్ట్రంలో మోడల్ గ్రామాలుగా ఎంచుకోని పనులు చేయిస్తుందని తెలిపారు, ప్రస్తుతం జిల్లాలో ఉపాధి పథకం ద్వారా కేటా ఇచ్చే మేటీరియల్ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మురుగు కాలువలు, ఇతర భవన నిర్మాణ పనులు చేపడుతున్నారని తెలిపారు. ఈ యాప్ ద్వారా కేంద్ర పర్యవేక్షణ మొదలైతే భవిష్యత్తులో ఈ పనులన్నీ చేసే వీలుండదని అన్నారు.ఈపథకంలో పని చేస్తున్న ఉద్యోగులు ఎవరి పర్య వేక్షణలో విధులు నిర్వహించాలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర ఏమిటనే ప్రశ్నలు తలెత్తు తున్నాయని తెలిపారు అయితే, అవినీతి నిర్మూలనకే ఈ యాప్ తెచ్చామని కేంద్రం గొప్పలు చెప్పుకుంటుందని తెలిపారు అవినీతి నిర్మూలించాలంటే దానికి తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలి, తప్ప కేంద్రం ఆధీనంలోకి తీసుకోవడ మేమిటని ప్రశ్నించారు. దీని వలన పనుల కల్పన పూర్తిగా తగ్గి పోతాయని తెలిపారు. ఈయాప్ వలన ఉపాధి హామీ పథకం పై రాష్ట్రాలు తమ హక్కులను పూర్తిగా కోల్పోవడం జరుగు తుందని అగ్రహారం వ్యక్తం చేసారు,ఇప్పటికే దేశవ్యాప్తంగా బిల్లులు చెల్లింపులు చేయక పోవడం నిదులు కోరత విదించడం వంటి చర్యలకు పూనుకుంటుందని తెలిపారు ఇప్పుడు కోత్త మెలుకవలు పెట్టి ఉపాధి ఉసురు తీయాలని చూస్తుందని వెంటనే పది వారాలుగా చెల్లించని భకాయిలు వెంటనే చెల్లించాలి దీనిపై కూలీలను ఎక్కడికక్కడ కూడా గట్టి పెద్ద ఎత్తున అందోళన చేస్తామని వెంకన్న స్పష్టం చేశారు.

# ‘ముత్యమల్లే’ మెరిసిన జాన్వీ జాన్వీ



ఈ కొత్త రూపంతో మతులు చెడగొడుతోంది. చూడటానికి కొంచెం సింపుల్ గా ఉన్నా కానీ, ముత్యాలు బీడ్స్ తో ఈ పొడవాటి లెహంగాను సర్వాంగ సుందరంగా డిజైనర్ మలిచారు. వేకువ ఝామును మంచు పూలు మిలమిల మెరిసాయి. కానీ ఈ దృశ్యంలో జాన్వీ కపూర్ మంచి ముత్యమల్లే మెరుస్తోంది. మెరుపు లాంటి జాన్వీ కుర్రకారు గుండెల్లో భడభాగ్నిని రాజేస్తోంది. ఈ సుందరమైన దృశ్యం కేన్స్ 2025 ఉత్సవాల్లో కనిపించింది. మొట్టమొదటి సారి జాన్వీ కపూర్ కేన్స్ లో ఆరంగేట్రం చేసింది. కేన్స్ లో తాను నటించిన ‘హోమ్ బౌండ్’ స్క్రీనింగ్ లో ఈ అద్భుతమైన లుక్ తో కనిపించింది. జాన్వీ ఈ కొత్త రూపంతో మతులు చెడగొడుతోంది. చూడటానికి కొంచెం సింపుల్ గా ఉన్నా కానీ, ముత్యాలు బీడ్స్ తో ఈ పొడవాటి లెహంగాను సర్వాంగ సుందరంగా డిజైనర్ మలిచారు. ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ తరుణ్ తహిలియాని దీనిని డిజైన్ చేసారు. ఈ లుక్ లో గ్రేస్ ఉంది. గ్లామర్ ని సాంప్రదాయ బద్ధంగా ఎలివేట్ చేసే నైపుణ్యం కనిపించింది. ధడక్ తో ఆరంగేట్రం చేసిన జాన్వీ సహనటుడు ఇషాన్ ఖట్టర్ కూడా కేన్స్ 2025లో సందడి చేస్తుండడం విశేషం. అతడు విశాల్ జెత్వా కూడా జాన్వీతో పాటు కేన్స్ లో సందడి చేస్తూ కనిపించారు. ఈ ముగ్గురూ కేన్స్ 2025 లో ‘హోమ్ బౌండ్’ ప్రపంచ ప్రీమియర్ కోసం ఆత్రుతగా కనిపించారు. ఈ ఉత్సవాల్లో జాన్వీ కపూర్ గురూజీ, ప్రముఖ దర్శకనిర్మాత కరణ్ జోహార్ కూడా ఉన్నారు. కరణ్ ధర్మ ప్రొడక్షన్స్ భాగస్వామి అయిన బిలియనీర్ అదర్ పూనవాలా భార్య నటాషా కూడా ఈ ఉత్సవాలలో సందడి చేసారు. జాన్వీతో సోదరి ఖుషీ కపూర్, ఆమె ప్రియుడు శిఖర్ పహారియా కూడా బృందంలో చేరారు. వారి స్నేహితుడు ఓర్హాన్ అవత్రమణి అలియాస్ ఓర్రీ కూడా సందడి చేయడం హాట్ టాపిగ్గా మారింది. నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వం వహించిన హోమ్ బౌండ్ ప్రచారానికి మిత్రలు అంతా ఏకమవ్వడం విశేషం.

# తెలుగు దర్శకుడిపై నటి కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు

తాజాగా నటి సయామీ కౌర్ తన కెరీర్ ఆరంభంలో జరిగిన వేధింపుల ఘటనను గుర్తు చేసుకున్నారు. మీటూ ఉద్యమ పర్యవసానంలో చాలా మంది నటీమణులు మేల్ కోస్టార్స్ పై ఆరోపిస్తూ తెరపైకొచ్చారు. కొందరిపై కోర్టుల పరిధిలో విచారణలు జరిగాయి. ఏళ్ల తరబడి గ్యాప్ వచ్చాక ఆరోపించడం వల్ల ప్రయోజనం శూన్యం అని నిరూపణ అయింది. ఈ కేసుల్లో పోలీసులు సాక్ష్యాధారాలను సమర్పించడంలో విఫలమవుతున్నారు. ఇప్పటికీ కొన్నేళ్ల క్రితం జరిగిన ఘటనలను ప్రస్థావిస్తూ నటీమణులు కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు చేయడం హాట్ టాపిగ్గా మారుతోంది. తాజాగా నటి సయామీ కౌర్ తన కెరీర్ ఆరంభంలో జరిగిన వేధింపుల ఘటనను గుర్తు చేసుకున్నారు. పాపులర్ బాలీవుడ్ వెబ్ సైట్ తో మాట్లాడుతూ సయామీ సంచలన వ్యాఖ్యలు చేసారు. తనకు 19 -20 ఏళ్ల వయసు ఉన్నప్పుడు అవకాశాల కోసం ప్రయత్నించగా, ఆ సమయంలో ఒక మహిళా ఏజెంట్ తనను రాజీ పడాల్సిందిగా దర్శకుడు కోరినట్టు తెలిపింది. అవకాశం కావాలంటే రాజీ పడాలని ఆమె సూచించింది. ఒక మహిళ ఇంకో మహిళతో ఈ మాట చెప్పడం ఆశ్చర్యపరిచిందని సయామీ ఇంటర్వ్యూలో వెల్లడించింది. మేడమ్ మీరు ఏం చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదని అన్నాను. నేను పదే పదే దానిని రిపీట్ చేస్తూనే ఉన్నాను.. ఆపై చివరికి ఆమె ఇలా అంది. చూడండి.. మీరు అర్థం చేసుకోవాలి అని చెప్పింది. కానీ నేను ఆ మార్గంలో వెళ్లలేను. నా జీవితంలో నాకు కొన్ని పరిమితులు ఉన్నాయి. ఒక మహిళ ఇలా అనడం బాధించింది అని కూడా సయామీ ఇంటర్వ్యూలో అన్నారు. అయితే సయామీ ఖేర్ ఆ మహిళా కాస్టింగ్ ఏజెంట్ ఎవరో చెప్పలేదు. తనను కమిట్ మెంట్ అడిగిన దర్శకుడు ఎవరో కూడా వెల్లడించలేదు. ఆమె నన్ను రాజీ పడమని చెప్పిందని



మాత్రమే అన్నారు. సయామీ తెలుగు చిత్రం రేయ్ (2015)తో తెలుగులో నటనా రంగ ప్రవేశం చేసింది. మిర్జ్యా (2016)తో హిందీలో అరంగేట్రం చేసింది. మౌళి (2018), చోక్డ్ (2020), వైల్డ్ డాగ్ (2021), ఘూమర్ (2023) చిత్రాలలో నటించింది. ఆమె స్పెషల్ (2020), ఫాదు (2022) అనే వెబ్ సిరీస్‌లలో కూడా నటించింది. బాలీవుడ్ బబుల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సయామి ఖేర్ లైంగిక వేధింపుల ఆరోపణలు చేసారు. తెలుగు దర్శకుడు కమిట్మెంట్ అడిగాడని గుర్తు చేసుకున్నారు.

# అల్లు అర్జున్ అతిథిగా ఆ సంబరాలు..!

అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా విడుదల తర్వాత కొన్ని వారాల పాటు విదేశాల్లో విశ్రాంతి తీసుకున్నారు. టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ స్టార్‌డం పుష్ప 2తో ఒక్కసారిగా పెరిగి పోయింది. పాన్ ఇండియా రేంజ్‌లో స్టార్ హీరోల జాబితాలో చోటు దక్కించుకున్న అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో సినిమాను చేస్తున్నాడు. అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న బన్నీ-అట్లీ కాంబో మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభంకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి వీఎఫ్ఎక్స్ కంపెనీ ఈ సినిమా కోసం వర్క్ చేయబోతుంది. అంతే కాకుండా హాలీవుడ్ సినిమాలకు వర్క్ చేసిన సాంకేతిక నిపుణులు ఈ సినిమా కోసం వర్క్ చేయబోతున్నట్లు సమాచారం అందుతోంది. మొత్తానికి వీరి కాంబో మూవీ తెలుగు, తమిళ ప్రేక్షకుల్లోనే కాకుండా పాన్ ఇండియా ప్రేక్షకులకు ఆసక్తిని రేకెత్తిస్తోంది. అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా విడుదల తర్వాత కొన్ని వారాల పాటు విదేశాల్లో విశ్రాంతి తీసుకున్నారు. అదే సమయంలో అట్లీ సినిమా కోసం ఫిజికల్‌గా రెడీ అయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోనే ప్రముఖ ట్రైనర్ సమక్షంలో రెడీ



అవుతున్న అల్లు అర్జున్ జులై నెలలో చిన్న బ్రేక్ తీసుకోబోతున్నట్లు సమాచారం అందుతోంది. యూఎస్‌లోని తెలుగు వారి కోసం ప్రత్యేక ఈవెంట్‌లో పాల్గొనేందుకు గాను అల్లు అర్జున్ వెళ్లనున్నారని సమాచారం అందుతోంది. జులైలో జరగబోతున్న 8వ అమెరికా తెలుగు సంబరాల్లో అల్లు అర్జున్ పాల్గొనేందుకు ఓకే చెప్పారు. ఇప్పటికే అల్లు అర్జున్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో నిర్వాహకులు అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు.

నివాస్ న్యూస్ సినిమా

# ఇస్మార్ట్ నిధి చీరలో అందాల విందు



సవ్యసాచి మరియు మిస్టర్ మజ్ను సినిమాలతో హీరోయిన్ గా టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. మొదటి రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చడంతో ఈ అమ్మడి కెరీర్ ముందుకు సాగడం కష్టమే అని అంతా భావించారు. కానీ అనూహ్యంగా ఈ అమ్మడికి ఇస్మార్ట్ సక్సెస్ దక్కడంతో కెరీర్ లో దూసుకు పోతుంది.రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమా లో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించి మెప్పించిన విషయం తెల్సిందే. ఆ సినిమా సూపర్ హిట్ అయిన వెంటనే పవన్ కళ్యాణ్ కు జోడీగా క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న హరి హర వీరమల్లు సినిమా లో నటించే అవకాశం దక్కించుకుంది.సినిమాల్లో ఏ స్థాయిలోఅందాలను ఈ అమ్మడు ఆరబోస్తూ ఉంటుందో సోషల్ మీడియాలో అంతకు మించి అన్నట్లుగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉంటుంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు మంచి కలర్ ఇంకా బాడీ లాంగ్వేజ్ ఉన్న నిధి అగర్వాల్ ఏ ఫొటోలు షేర్ చేసినా కూడా జనాలు వావ్ అనాల్సిందే.